# మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ

RNI NO:TGTEL/25/A5443

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | గురువారం | 18.06.2026 | సంపుటి : 01 | సంచిక : 163 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | THURSDAY | 18.06.2026 | Volume : 01 | Issue : 163 | Pages : 12 | Cost : 2/- |







## హర్మూజ్‌లో ఆంక్షలు ఉండరాదు

**భారత నావికుల రక్షణ మాకు ముఖ్యం**

- హర్మూజ్‌పై ఆంక్షలు తొలగించడం ప్రపంచానికి అవసరం
- ట్రంప్‌తో భేటీలో ప్రధాని మోడీ స్పష్టీకరణ
- మోడీ తనకు మంచి మిత్రుడు అంటూ మరోమారు ట్రంప్ వ్యాఖ్య



**ప్యారిస్,జూన్ 17 :** హర్మూజ్ జలసంధి వద్ద ఎలాంటి ఆంక్షలు ఉండొద్దని, అక్కడ స్వేచ్ఛా వాణిజ్యం జరగాలని ప్రధాని మోదీ అన్నారు. అక్కడ వేలాది మంది భారత నావికుల భద్రతే తమకు ముఖ్యమని,

మిగతా2లో...

## ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ కాదు

### ఇక్కడే మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం

● ఆ భావన నుంచి అంతా బయటపడితే మంచిది ● సర్కార్ బడుల నుంచే ఐఎఎస్,ఐపిఎస్‌లు వచ్చారు ● అందరికీ విద్య లక్ష్యంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు ● కులమాతలకు అతీతంగా విద్య అందించాలన్న లక్ష్యం ● ఆరుట్లలో రూ.15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్కూల్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్



**రంగారెడ్డి,జూన్ 17 :** ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్య మైన విద్య అవసరమని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ బడుల్లో చదివి ఐఏఎస్, ఐపీఎ స్, సీఎంలు అయినవాళ్లు ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ అనే ఆలోచన పోవాలని అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. ఆరుట్లలో రూ. 15 కోట్లతో అంతర్జాతీయ

మిగతా2లో...



## సైబర్ నేరస్థులు పరాన్న జీవులు

- ప్రజలను మోసగించే వారు సమాజానికి చేటు
- అలాంటివారు జైల్లో ఉండడమే కరెక్ట్
- సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,జూన్ 17 :** సైబర్ నేరస్థులు అమాయక ప్రజలను మోసంచేసి కోట్లాది రూపాయలు కాజేసే పరాన్నజీవులని సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి నేరాలకు పాల్పడుతున్న వారిపై చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడింది. ఈ మేరకు ఓ సైబర్ ఫ్రాడ్ కేసులో నిందితుడికి బెయిల్ నిరాకరించి, ఆ పిటిషన్‌ను తిరస్కరిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది న్యాయస్థానం.

మిగతా2లో...

## నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు శుభవార్త

- రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా బస్సు ప్రయాణం
- రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**కరీంనగర్,జూన్ 17 :** ఈనెల 21న నిర్వహించే నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

మిగతా2లో...

## వరంగల్ పర్యటనలో పవన్ కళ్యాణ్

● అభిమాని చిన్నారి నిరంజన్‌కు పరామర్శ ● వైద్యం కోసం లక్ష రూపాయాల ఆర్థికసాయం ● భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు



**వరంగల్,జూన్ 17 :** ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న అభిమాని నిరంజన్ (17)ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరామర్శించారు. బుధవారం హనుమకొండ, హనుమాన్ నగర్‌లోని బాలుడి ఇంటికి వెళ్లారు. బాలుడితో కొద్దిసేపు ముచ్చటించారు. నిరంజన్ కుటుంబానికి పవన్ భరోసా ఇచ్చారు. నిరంజన్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష ఆర్థిక సాయం అందించారు. చిన్ననాటి నుంచి మీరంటే ప్రాణం అని చెప్పిన నిరంజన్ మాటలకు పవన్ చలించి పోయారు. నిరంజన్‌ను హత్తుకుని ముద్దాడారు. తను ఆరోగ్యంగా ఉన్న సమయంలో పవన్ పాటలకు వేసిన డాన్స్‌ల వీడియోలను నిరంజన్.. పవన్‌కు చూపించారు. తిరుమల నుంచి తెప్పించిన వస్త్రాన్ని నిరంజన్‌కు అందించారు. భద్రకాళి ఆలయంలో పూజ చేయించిన అమ్మవారి వెండి ప్రతిమను నిరంజన్ తల్లిదండ్రులకు అందజేశారు. ఇక, పవన్ పర్యటన నేపథ్యంలో అభిమానులు పెద్ద సంఖ్యలో బాలుడి ఇంటి దగ్గరికి చేరుకున్నారు. కాగా, నిరంజన్‌కు చిన్నప్పటి నుంచి పవన్ అంటే ప్రత్యేక అభిమానం. ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న అతడు తన అభిమాన హీరో

మిగతా2లో...

## రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- వారు ఆర్థికంగా ఎదగాలన్న దిశగా కృషి
- పేదలు సన్నబియ్యం తినాలి..రైతులు ఆర్థికంగా ఎదగాలి
- సన్నరకాలను పండించేలా రైతు కమిషన్ సిఫారసు
- కేబినేట్ సబ్ కమిటీలో చర్చించినట్లు భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్,జూన్ 17 :** రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. లాభదాయక వ్యవసాయం వైపు తెలంగాణ అడుగులు వేయాలని సూచించారు. పేదలు సన్నబియ్యం తినాలని.. రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. సచివాలయంలో భట్టివిక్రమార్క అధ్యక్షతన బుధవారం కేబినెట్ సబ్ కమిటీ సమావేశం అయింది. ఈ భేటీకి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోళ్లు,

మిగతా2లో...



## టెలిగ్రామ్ యాప్ నిషేధం బుర్రతక్కువ పని

**కేంద్రం తీరుపై మండిపడ్డ రాహుల్, కేజ్రీవాల్**

**న్యూఢిల్లీ,జూన్ 17 :** నీట్-యూజీ రీ-ఎగ్జామ్ నేపథ్యంలో టెలిగ్రామ్ యాప్‌ను తాత్కాలికంగా నిషేధించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వివాదాన్ని రేకెత్తించింది. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహా ప్రతిపక్ష నాయకులు ఈ చర్యను తీవ్రంగా విమర్శించారు. 'ఈ చర్య నిజంగా పేపర్ లీక్‌లను నిరోధిస్తుందా' అని వారు సందేహాలు వ్యక్తం చేశారు.

మిగతా2లో...

## రాష్ట్రంలో సంక్షేమం లేదు.. అంతా సంక్షోభమే...

● దండుపాళ్యం బ్యాచ్ రాష్ట్రాన్ని దోచుకుంటోంది ● జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి సున్నా... ● ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కెసిఆర్ మళ్లీ సిఎం ● సర్‌పై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాల్సిందే ● పాలేరు నియోజకవర్గ బూత్ కార్యకర్తల భేటీలో కెటిఆర్



**ఖమ్మం,జూన్ 17 :** రాష్ట్రంలో సంక్షేమం లేదని.. ఎక్కడ చూసినా కూల్చివేతలే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణలో రాక్షస పాలన సాగుతోందని ఆయన విమర్శించారు. దండుపాళ్యం ముఠాకు అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అయితే ఇక్కడ మంత్రులు ఆయనను మించిపోయారంటూ దుయ్యబట్టారు. రెవెన్యూ మంత్రి అవినీతికి హద్దు లేకుండా పోయిందని ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. పాలేరు నియోజకవర్గం వెంకటగిరిలో బూత్‌లెవల్ కార్యకర్తల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించారని అన్నారు. కేసీఆర్ మళ్లీ రావాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వచ్చేది

మిగతా2లో...



## రెండోవిడతలో గుడిసువాసులకు ప్రాధాన్యం

- 75 వేల గుడిసెవాసుల దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన
- గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,జూన్ 17** ఇందిరమ్మ ఇళ్లు రెండో విడతలో గుడిసె వాసులకే తొలి ప్రాధాన్యం ఇస్తామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లపై

మిగతా2లో...

## సర్‌తో ముస్లిం ఓట్ల తొలగింపు కుట్ర

- బెంగాల్, బాహార్‌లే ఇందుకు నిదర్శనం
- మీడియాతో మంత్రి అజారుద్దీన్ వ్యాఖ్య



**హైదరాబాద్,జూన్ 17 :** 'సర్' ప్రక్రియతో ముస్లింల ఓట్లను తొలగించే అవకాశముందని తెలంగాణ మంత్రి అజారుద్దీన్ షాకింగ్ కామెంట్స్ చేశారు. 'సర్' అందరి అంశమైనా.. ముస్లింల ఓట్లనే టార్గెట్ చేస్తారని ఆరోపించారు. పశ్చిమబెంగాల్, బిహార్‌లో ముస్లింల ఓట్లు తొలగించి బీజేపీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.

మిగతా2లో...

## హర్మూజ్‌లో ఆంక్షలు ఉండరాదు

(మొదటి పేజీ తరువాయి)

వారికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ7 సదస్సులో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పశ్చిమాసియాలో శాంతి కోసం ట్రంప్ కృషి చేశారని, హర్మూజ్ తెరవడంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మేలు జరిగిందన్నారు. ఇరు దేశాల మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం జరగనుందని చెప్పారు. పశ్చిమాసియాలో శాంతి నెలకొనేందుకు కృషి చేసినందుకు అధ్యక్షుడు ట్రంప్‌నకు మోడీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురి నేతల మధ్య కీలక సంభాషణ జరిగింది. ట్రంప్‌తో ప్రధాని మోడీ ఇలా అన్నారు.. 'ప్రపంచానికి హోర్ముజ్‌ను తెరవడం అత్యవసరం. సముద్రయాన స్వేచ్ఛను కచ్చితంగా కాపాడాలని.. దానిపై మనం ప్రత్యేక దృష్టి సారించాలని మేము ఎప్పుడూ చెబుతూనే ఉన్నాం. సముద్ర వాణిజ్య రంగంలో లక్షలాది మంది భారతీయ నావికులు ప్రపంచవ్యాప్తంగా వివిధ సముద్రాల్లో విధుల్లో ఉన్నారు. ఇది చాలా ముఖ్యమని నేను భావిస్తున్నాను? ఒప్పందంలో నావికుల భద్రతకు భరోసా లభిస్తుందని.. వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని నాకు నమ్మకం ఉందని అన్నారు. అనంతరం ట్రంప్ మాట్లాడుతూ.. 'ఫ్రాన్స్‌లో మాకు కొన్ని అద్భుతమైన సమావేశాలు జరిగాయి. ముఖ్యంగా భారత ప్రధాని మోడీతో చాలా మంచి చర్చలు జరిగాయి. మేము వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నాం. అమెరికా-భారతదేశం మధ్య చాలా విషయాలు జరుగుతున్నాయి. అమెరికా అత్యుత్తమ స్థితిలో ఉంది. మా ఆర్థిక వ్యవస్థ 19.2 ట్రిలియన్ డాలర్లకు పైగా స్థాయికి చేరుకుంది. మేము కర్మాగారాలను, మౌలిక సదుపాయాలను నిర్మిస్తున్నాం. ప్రధాని మోడీ అమెరికాలో భారీగా పెట్టుబడులు పెడుతున్నారు. అక్కడ చాలా ఖర్చు చేస్తున్నారు. ఆ కృషిని మేము అభినందిస్తున్నాం. మోడీ నాకు చాలా కాలంగా మిత్రుడు. మా మధ్య ఎప్పుడూ గొప్ప సంబంధం ఉంది. మీతో కలిసి ఉండటం చాలా సంతోషంగా ఉందని ట్రంప్ పేర్కొన్నారు. నాకు భారతదేశం పట్ల చాలా గౌరవం ఉంది. మోడీ ఉన్నంతకాలం భారతదేశం పోషించాల్సిన పాత్ర చాలా ఉంది. మోడీ ఎప్పుడూ ప్రశాంతంగా కనిపిస్తారు. కానీ చాలా గట్టి మనిషి అంటూ అభినందించారు.

## వరంగల్ పర్యటనలో పవన్ కళ్యాణ్

(మొదటి పేజీ తరువాయి)

పవన్ కల్యాణ్‌ను కలవాలన్న కోరికను కుటుంబసభ్యులతో వెలిబుచ్చాడు. ఈ విషయం పవన్ వరకు వెళ్లింది. ఆయన తన అభిమాని కోసం హనుమకొండకు వచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన అభిమానిని కలిశారు. అతడికి చెప్పలేనంత సంతోషాన్ని అందించారు. జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న నిరంజన్ అనే బాలుడు తనకు అభిమాని అని, తనను కలవాలన్న అతడి ఆకాంక్షను తెలుసుకున్న పవన్.. ఉదయం నేరుగా బాలుడి నివాసానికి వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. తన పర్యటనకు సంబంధించిన ఫొటోలతో 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. కొద్ది రోజుల క్రితం వరంగల్ జిల్లా హనుమకొండకు చెందిన నిరంజన్ అనే యువకుడు అరుదైన వ్యాధితో పోరాడుతూ నన్ను కలవాలనే ఆకాంక్షను వ్యక్తం చేసిన వీడియోను చూశాను. నిరంజన్ ఆకాంక్షను నెరవేర్చాలని భావించాను. ఈరోజు హనుమకొండలోని అతని నివాసానికి వెళ్లి పరామర్శించాను. అరుదైన వ్యాధితో చేస్తున్న పోరాటంలో అతడి అసాధారణ ధైర్యం, ఆత్మవిశ్వాసం,



ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న తీరు స్ఫూర్తిదాయకం. తీవ్రమైన అనారోగ్య సమస్యల మధ్య నిరంజన్ చూపుతున్న మనోధైర్యం ప్రశంసనీయం. నిరంజన్ సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని ప్రార్థించాను. భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు అతనిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను. భగవంతుని ఆశీస్సులతో నిరంజన్ త్వరగా కోలుకోవాలి. ప్రియమైన నిరంజన్.. నీ ధైర్యం నీ కష్టాలకంటే గొప్పది. త్వరలో నిన్ను సంపూర్ణ ఆరోగ్యంతో, చిరునవ్వుతో, మరింత ఉత్సాహంగా చూడాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. అదే సమయంలో వరంగల్, హనుమకొండ పర్యటనకు పూర్తి సహాయ సహకారాలు అందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖకు కృతజ్ఞతలు. తెలంగాణ ప్రజలు నాపై చూపిస్తున్న ప్రేమ, ఆప్యాయత, అభిమానానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదాలు, ప్రేమ నాకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయి. నాపై మీ మమకారాన్ని జీవితాంతం నా హృదయాంతరాల్లో నిలుపుకొంటాను' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిరంజన్ ఓ కుక్క పిల్ల బొమ్మ చూపించి దాన్ని పెంచుకోవాలని ఉందని చెప్పగా, కొని పంపుతానని పవన్ హామీ ఇచ్చారు. కుక్కను పెంచుకోవడానికి ఇంటి ఓనర్స్ అనుమతి కావాలని నిరంజన్ తండ్రి చెప్పగా, స్వయంగా ఆ ఇంటి ఓనర్స్‌ని పిలిపించి మాట్లాడారు. నిరంజన్ తల్లిదండ్రులు వృత్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో కాకతీయ ఆసుపత్రి క్యాంటిన్‌లో పని చేసేవాళ్లమని చెప్పగా, వారి జీవనోపాధి మెరుగుపర్చేందుకు క్యాంటిన్ పెట్టించాలని జనసేన తెలంగాణ రాష్ట్ర నేతలకు సూచించారు. నిరంజన్ పరామర్శ పూర్తయిన వెంటనే పవన్ వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆయన వెంట జనసేన నేతలు శంకర్ గౌడ్, శ్రీరామ్ తాళ్లూరి, రాధారం రాజలింగం, ఆర్ కె సాగర్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ కాదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాణాలతో ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. స్కూల్‌లో డిజిటల్ క్లాస్‌రూమ్స్, లైబ్రరీ, ల్యాబ్స్, అత్యాధునిక కిచెన్, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం తిన్నారు. ఆహ్లాదకరంగా ఏర్పాటు చేసిన మైదానంలో సరదాగా విద్యార్థులతో ఫుట్‌బాల్ ఆడారు. ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూల్‌ను సర్కార్ నిర్మించింది. స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఆరుట్ల పాఠశాలను పైలట్ ప్రాజెక్టుగా నిర్మించామని తెలిపారు. విద్యాశాఖపై ప్రభుత్వం రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యపై తల్లిదండ్రులకు అపోహలు ఉన్నాయని.. అందరి అపోహలు తొలగించేందుకే తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే విద్యా కమిషన్ వేశామని ముఖ్యమంత్రి తెలిపారు. విద్య మాత్రమే మన జీవితాలను సమూలంగా మార్చగలదన్నారు. విద్య ఖర్చు కాదని.. పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. విద్యతో సమాజంలో మార్పు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం వర్గానికొక స్కూల్ పెట్టి కుల వ్యవస్థను ప్రోత్సహించిందని సీఎం విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ కులానికొక స్కూల్ పెట్టారన్నారు. కుల వ్యవస్థను నిర్మూలించేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామని వివరించారు. మెస్సీని హైదరాబాద్‌కు తీసుకువస్తే విమర్శలు చేశారని.. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకే మెస్సీని తీసుకువచ్చామని తెలిపారు. మెస్సీ.. డ్రగ్స్ ముఠా లీడర్ కాదని, ఆర్థిక నేరగాడు కాదన్నారు. గత ప్రభుత్వం యూనిఫామ్‌లు ఇస్తే.. నెల రోజులకే చిరిగి పోయాయని విమర్శిస్తూ.. ఈ ప్రభుత్వం నాణ్యమైన వస్తువులతో విద్యా కిట్ ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్ఫూర్తినిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరం అన్నారు. త్వరలోనే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభిస్తాం. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకు మెస్సీని హైదరాబాద్‌కు తీసుకొస్తే విమర్శలు చేశారు. విద్యాకిట్ల పంపిణీ కోసం రూ.680 కోట్లతో టెండర్లు పిలిచాం. రూ.680 కోట్ల టెండర్లలో రూ.2వేల కోట్ల స్కామ్ జరిగిందని ఒకాయన అంటున్నారు.. ఎలా సాధ్యమో చెప్పాలి. విద్యారంగంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం' అని సీఎం అన్నారు.

## రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

నిల్వ సదుపాయాలపై ఈ సమీక్షలో చర్చించామని తెలిపారు. నాణ్యమైన వరి రకాల సాగుకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తామని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ సోనామసూరికి సంబంధించి వివిధ రకాలపై ఫోకస్ పెట్టామని వివరించారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ ఉన్న పంటలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పుకొచ్చారు. బాయిల్డ్ రైస్ కొనుగోళ్లు నిలిపివేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర విధానాలతో తెలంగాణ రైతాంగం నష్టపోతోందని భట్టి విక్రమార్క విమర్శించారు. గ్రామగ్రామాన రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని రైతు కమిషన్ తెలిపింది. మేలుజాతి వంగడాలతో రైతుల ఆదాయం పెరుగుతుందని వ్యవసాయ కమిషన్ సూచించింది. రాబోయే సీజన్లలో నాణ్యమైన వరి రకాల సాగు విస్తరణ లక్ష్యమని పేర్కొంది. ఎఫ్‌సీఐ కొనుగోళ్లు తగ్గించడంతో రైతులకు ఇబ్బందిగా మారిందని వ్యవసాయ కమిషన్ అభిప్రాయపడింది. రైతాంగాన్ని అదుకునేందుకు ప్రజాప్రభుత్వం ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. జాతీయంగా, అంతర్జాతీయంగా డిమాండ్ ఉన్న మేలు రకాల సాగుకు రైతులను ప్రోత్సహించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. పేదలు కూడా సన్న బియ్యం తినాలి.. రైతులను ఆర్థికంగా ఆదుకోవాలి అనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం నిర్ణయాలను తీసుకుని ముందుకు వెళుతోందని ఆయన అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు, నిల్వ సదుపాయాలు, వానకాలం సాగు పై కేబినెట్ సబ్ కమిటి చర్చింది. బిపిటి 5204, తెలంగాణ సోనా జై శ్రీరామ్, హెచ్‌ఎంటీ రకాల వంగడాలను రైతులు పెద్ద ఎత్తున సాగు చేసుకునేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని రైతు కమిషన్ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. రాబోయే సీజన్లలో ఈ రకాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించడం ద్వారా అటు రైతులకు అదనపు ఆదాయం, ఇటు మార్కెట్ రంగానికి పూర్తి ప్రయోజనం చేకూరుతుందని, వరి సాగులో తెలంగాణ రాష్ట్రం మరింత లాభదాయకమైన దిశగా అడుగులు వేస్తుందని వ్యవసాయ కమిషన్ సైతం కేబినెట్ సబ్ కమిటీకి నివేదించింది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా.. కొనుగోళ్ళకు తగ్గిస్తూ మనల్ని ఇబ్బంది పెడుతోందని వ్యవసాయ కమిషన్ తెలిపింది. అంతేకాక బాయిల్డ్ రైస్ ను ఏమాత్రం కొనుగోలు చేయడం లేదని స్పష్టం చేసింది. రాష్ట్ర రైతాంగాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని తెలిపింది.

## రాష్ట్రంలో సంక్షేమం లేదు..అంతా సంక్షోభమే...

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, తిరిగి కేసీఆర్ సీఎం కావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయం సంక్షోభంలోకి పోతే పట్టించుకున్న దిక్కు లేదని కేటీఆర్ విమర్శించారు. ఆర్థిక మంత్రి కమీషన్లకు అక్రమాలకు అంతం లేదన్నారు. రాష్ట్రంలో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని.. వారికి కనీసం యూరియా ఇచ్చే పరిస్థితి లేదని మాజీ మంత్రి అన్నారు. కేసీఆర్ చేసిన అప్పు..కాళేశ్వరం, భక్తరామదాసు, తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసమని స్పష్టం చేశారు. పేద విద్యార్థుల కోసం మెడికల్ కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. బూత్‌ల వారీగా బలమైన కార్యకర్తల నిర్మాణం జరగాలని కేటీఆర్ అన్నారు. సర్ అంటే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అని.. దేశంలో ఇప్పటికి 13 సార్లు జరిగిందని.. ఇప్పుడు 14వ సారి అని తెలిపారు. సర్‌ను పట్టించుకోక పోతే నష్టం తప్పదన్నారు. ఈనెల 25 నుంచి వచ్చే నెల25 వరకూ ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి బూత్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్క అంశాన్ని ప్రస్తావించాలని సూచించారు. ఇది చాలా కీలకమైన సమయమని, ఒక్క ఓటు కూడా పోకుండా చూసుకోవాలన్నారు. 'నిజాయతీగా ఎన్నికలు జరిగితే కేసీఆర్ ఈరోజు 100 సీట్లతో గెలుస్తారు.. నిజాయతీగా గెలవాలంటే మనం జాగ్రత్తగా ఉండాలి' అంటూ కార్యకర్తలకు కేటీఆర్ సూచించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా జిల్లా ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. దాచుకోవడం దోచుకోవడం తప్ప జిల్లా అభివృద్ధికి వారు పాటుపడిందేమి లేదని స్వార్థ ప్రయోజనాల కోసమే పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఒక మంత్రి భూముల కబ్జాలకు పాల్పడుతుంటే, మరో మంత్రి వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టారన్నారు. ఇక ఆర్థిక మంత్రి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేశారని విమర్శించారు. ప్రతిరోజు కేసీఆర్ అప్పులు చేశాడని మొరుగుతున్న నాయకులు ఎందుకు చేశారో బదులిచ్చారు. కేసీఆర్ చేసిన అప్పులకు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి సజీవ సాక్షాలుగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో లక్షల కోట్లు అప్పుచేసి ఏమి అభివృద్ధి చేసిందో రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారన్నారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి ఆలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ దందాలకు పాల్పడుతూ అనేక అక్రమాలకు ఊతమిస్తున్నారన్నారు. మరికొద్ది రోజుల్లో ఎస్ ఐ ఆర్ పక్రియ ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ప్రతి బిఎల్ఎ అప్రమత్తంగా ఉండాలన్నారు.

## సైబర్ నేరస్థులు పరాన్న జీవులు

(మొదటి పేజీ తరువాయి)

ఈ పిటిషన్ విచారణ సందర్భంగా.. సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం సైబర్ నేరాలపై పెరుగుతున్న ముప్పుపై ఆందోళన వ్యక్తం చేసింది. ప్రజలను ఆకర్షించి భారీ లాభాలొస్తాయని నమ్మబలికి వారిని మోసగించే వ్యక్తులు సమాజానికి ప్రమాదకరమంది. 'మీరు పరాన్నజీవులు.. పెట్టుబడిదారుల నుంచి డబ్బు తీసుకుని మోసం చేస్తున్నారు. మీలాంటి వారు జైల్లో ఉండటమే సమాజానికి శ్రేయస్కరం. సైబర్ నేరస్థుల విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలి. ఇలాంటి నేరాలు ఎప్పుడూ పాన్ ఇండియా స్థాయిలో జరుగుతూ ఉంటాయి. గుజరాత్‌లో ఒకరు, ఆ తర్వాత ముంబై మరొకరి నుంచి.. ఇలా అందరి నుంచి డబ్బులు వసూలు చేస్తారు' అని ధర్మాసనం పేర్కొంది. కోర్టుకు అందించిన వివరాలను ప్రస్తావిస్తూ.. గతేడాది చివరి నాటికి దేశం లో డిజిటల్ మోసాల కారణంగా రూ.3 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్టు పేర్కొంది న్యాయస్థానం. సైబర్ నేరాల తీవ్రతను ఇది విస్పష్టంగా తెలియజేస్తోందని వ్యాఖ్యానించింది. కాగా.. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో(ఎన్సీఆర్బీ) గణాంకాల ప్రకారం.. 2021 నుంచి 2023 మధ్య సుమారు 63 శాతం సైబర్ మోసాలు పెరగడంతో కేసుల సంఖ్య 86 వేల మార్కును దాటింది. వీటిలో కర్ణాటక తొలి స్థానంలో ఉండగా.. తెలంగాణ, ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

## టెలిగ్రామ్ యాప్ నిషేధం బుర్రతక్కువ పని

(మొదటి పేజీ తరువాయి)

పరీక్షా పేపర్ లీక్‌లను అరికట్టడంలో విఫలమైన ప్రభుత్వం విద్యార్థులను లక్ష్యంగా చేసుకుంటోందని ఆరోపించారు 'పేపర్ లీక్ మాఫియాపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, టెలిగ్రామ్‌ను నిషేధించారు. ఇది సమస్యకు పరిష్కారం కాదు. దొంగలను పట్టుకోలేక, బాధితుల తలుపులకు తాళం వేస్తున్నారు. లక్షలాది మంది విద్యార్థులు ఏళ్లుగా టెలిగ్రామ్‌ను ఉపయోగిం చుకుని నోట్స్, టెస్ట్ సిరీస్‌లు, డిస్కషన్‌లతో చదువుకుంటున్నారు. ఆ సౌకర్యాన్ని లాక్కోవడం పేపర్ లీక్‌లకు పరిష్కారం ఎలా అవుతుంది' అని సోషల్ మీడియా ద్వారా రాహుల్ విమర్శించారు. అరవింద్ కేజ్రీవాల్ కూడా ఈ అంశంపై స్పందించారు. 'ఈ రోజు టెలిగ్రామ్‌ను నిషేధించారు. రేపు వాట్సాప్‌ను కూడా నిషేధిస్తారా?' అంటూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశ్నించారు. మరోవైపు ఈ నిషేధాన్ని సవాలు చేస్తూ టెలిగ్రామ్, ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు పావెల్ దురోవ్ కూడా ఈ చర్యపై అభ్యంతరం వ్యక్తం చేశారు. 'ఇది 15 కోట్లకు పైగా భారతీయ వినియోగదారులను శిక్షించడమే. ఈ చర్య అసలు లీక్‌లను ఆపదు' అని వ్యాఖ్యానించారు.

## నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులు హాల్‌టిక్కెట్ చూపించి ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చన్నారు. రవాణా కోసం విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. బుధవారం మంత్రులు లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్ మానకొండూరు మండలం తిమ్మాపూర్ నుంచి కరీంనగర్ వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీలో ఉద్యోగాల సంఖ్య పెంచామని, ఆర్టీసీ కార్మికులకు అన్ని వసతులు కల్పించే విధంగా కృషి చేస్తున్నామని మంత్రి పొన్నం వివరించారు. ఆర్థికంగా మహిళలను బలోపేతం చేసేందుకు ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశామని గుర్తు చేశారు. ఆర్టీసీలో మరిన్ని సేవలను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈనెల 21న జరిగే నీట్ పరీక్షలకు ఆర్టీసీ బస్సుల్లో విద్యార్థులు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు.

## రెండోవిడతలో గుడిసువాసులకు ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

గృహ నిర్మాణ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా గుడిసెల గుర్తింపునకు ప్రత్యేక సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. 75 వేల గుడిసెవాసుల దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన చేస్తామన్నారు. అర్హుల ఎంపిక పూర్తి పారదర్శకతతో చేపడతామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేయని గుడిసె వాసులకు మరో అవకాశం ఇస్తున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు. రెండో విడతలో 2.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడతామని వివరించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 2 వేల ఇళ్లు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే రూఫ్ రీప్లేస్‌మెంట్ పథకానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రతి నియోజకవర్గానికి 500 ఇళ్లు నిర్మిస్తామని.. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా 50 వేల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రమాదకర ఇంటి పైకప్పుల మార్పునకు రూ. 2 లక్షల వరకు సాయం అందిస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. అసంపూర్తిగా వదిలిన ఇళ్లను కూడా ఈ పథకంలో ప్రభుత్వం చేర్చనుందన్నారు. లబ్దిదారుడే ఇంటి నిర్మాణదారడని తెలిపారు. బీఎల్‌సీ విధానంలో నిర్మాణాలు చేపడతామని పేర్కొన్నారు. పట్టణాల్లో అవసరమైతే జీ ప్లస్ 1 నిర్మాణాలకు అనుమతి ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి వివరించారు.

## సర్‌తో ముస్లిం ఓట్ల తొలగింపు కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలోనూ అలాంటి కుట్రలకు పాల్పడే ఛాన్స్ ఉందని ఆరోపించారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మంత్రి అజారుద్దీన్ మాట్లాడారు. 'సర్' అంశంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరి ఓటుని వాళ్లే కాపాడుకునే బాధ్యత తీసుకోవాలని సూచించారు. 'సర్'లో తొలగించే ఓట్లతో గెలుపు, ఓటములు ఆధారపడి ఉంటాయని పేర్కొన్నారు. తాను ఎప్పుడూ మాట్లాడినా.. నిజాయితీగా మాట్లాడుతానని మంత్రి అజారుద్దీన్ తెలిపారు. తనకు తెలుగు రాయడం, చదవడం వచ్చు అని వివరించారు. తెలుగులో మాట్లాడటం మాత్రం కొంత ఇబ్బందిగా ఉంటుందని అన్నారు. చిన్నప్పుడు తెలుగులో రాయడం, చదవడం ప్రాక్టీస్ చేసేవాడినని తెలిపారు. తెలుగులో మాట్లాడితే తప్పులు పోతే కొంత ఇబ్బందిగా ఉంటుందని చెప్పారు. తనకు సులువుగా ఉండే భాషలోనే తాను మాట్లాడుతానని అన్నారు. తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు అనవసరపు విమర్శలు చేస్తూనే ఉంటాయని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో అద్భుతమైన పాలన అందిస్తున్నామని వ్యాఖ్యానించారు. విద్యారంగంపై సీఎం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని మంత్రి ఉద్ఘాటించారు. కేసీఆర్ హయాంలో పెండింగ్‌లో పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ని తమ ప్రభుత్వం చెల్లిస్తోందని స్పష్టం చేశారు. తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత చాలామంది పేదలకు సాయపడ్డానని.. పలు సమస్యలు పరిష్కరించానని తెలిపారు. తనకు పబ్లిసిటీపై మోజు లేదని అన్నారు. 200 మందికి పైగా ఆయా సమస్యలు పరిష్కరించాలని తనకు దరఖాస్తులు ఇచ్చారని తెలిపారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించానని మంత్రి అజారుద్దీన్ పేర్కొన్నారు.

## సిఎం రేవంత్‌తో ఈషాసింగ్ భేటీ



**హైదరాబాద్,జూన్ 17 :** మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ క్రీడాకారిణి, అర్జున అవార్డు గ్రహీత ఈషా సింగ్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవల జరిగిన ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ కప్ (రైఫిల్/పిస్టల్) 2026 పోటీల్లో స్వర్ణం సాధించి ప్రపంచ రికార్డు కైవసం చేసుకున్న నేపథ్యంలో ఈషా సింగ్ ని సిఎం రేవంత్ అభినందించి, సత్కరించారు.

# పాఠశాల బస్సుల భద్రతపై దృష్టి సారించాలి...

- యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ ఐపీఎస్.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 17** విద్యార్థుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్కూల్ బస్సుల నిర్వహణ , డ్రైవర్ల అర్హతలు , వాహనాల ఫిట్‌నెస్ విషయంలో తల్లి దండ్రులు , పాఠశాల యాజమాన్యాలు , సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ సూచించారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం స్కూల్ బస్సులకు చెల్లు బాటు అయ్యే ఫిట్‌నెస్ సర్టిఫికేట్ , ఇన్సూరెన్స్ , పర్మిట్‌లతో పాటు బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ , ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ , ఎమర్జెన్సీ ఎగ్జిట్ వంటి భద్రతా సదుపాయాలు ఖచ్చితంగా ఉండాలని ఆదేశించారు. వాహనాలు నడిపే డ్రైవర్లు తగిన అనుభవం , లైసెన్స్ కలిగి ఉండాలని , ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడ పరాదని , అతివేగం , నిర్లక్ష్య పు డ్రైవింగ్‌కు పాల్పడకుండా బాధ్యతా యుతంగా వ్యవ హరించాలని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు కూడా బస్సుల పరిస్థితిని , డ్రైవర్ల ప్రవర్తనను గమనిస్తూ , ఏవైనా లోపాలు ఉంటే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకు రావాలని కోరారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించ బోమని , నిబంధనలు ఉల్లంఘించే యాజ మాన్యాలు , డ్రైవర్ల పై కఠిన చట్టపరమైన చర్యలు తీసు కుంటామని ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ హెచ్చరించారు.

# పోక్సో & హత్య కేసులో సంచలన తీర్పు...!

- నిందితుడుకి పొక్సో కేసులో 20 సం. జైలు శిక్ష,హత్య కేసులో జీవిత ఖైదు..
- పోలీసు-ప్రాసిక్యూషన్ సమన్వయంతో నిందితులకు వరుస శిక్షలు.
- నిందుతుడికి శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను , పిపి,సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ.
- మైనర్లపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని,ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా జిల్లా పోలీస్ యంత్రాంగం.



**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జూలై -17 (ప్రజావాణి)** ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి. నరసింహస్వామి.రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి,వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లలో నమోదైన రెండు కేసుల్లో మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన పోక్సో కేసుతో పాటు,అదే బాలిక హత్య కేసులో నిందితుడికి పోక్సో కేసులో 20 సం.హత్య కేసులో జీవిత ఖైదు విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు ప్రధాన న్యాయమూర్తి రాధికా జైస్వాల్ బుధవారం తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.

కేసుల వివరాలు..
కోడిమ్యాల్ మండలం శ్రీరాములపల్లి గ్రామనికి చెందిన బండపల్లి నవీన్ అనే వ్యక్తి చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలికను లైంగికా వేధింపులకి గురి చేసిన విషయంలో బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు చందుర్తి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి అప్పటి వేములవాడ డిఎస్పీ వెంకటరమణ దర్యాప్తు అనంతరం నిందితుడినీ రిమాండ్ కి తరలించి కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేసారు.
వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో నమోదైన అదే మైనర్ బాలిక హత్య కేసులో బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు అప్పటి వేములవాడటౌన్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ కోడిమ్యాల మండలం శ్రీరాములపల్లి గ్రామనికి చెందిన బండపల్లి నవీన్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితుడి రిమాండ్ చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది.
కోర్టు తీర్పు..
కోర్టు విచారణలో భాగంగా అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో చందుర్తి,వేములవాడ కోర్టు కానిస్టేబుల్స్ లతీఫ్, మహేందర్ , కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,పొక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల కోర్టులో 15 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున గత పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ వాదించగా,శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలు పరిశీలీశీచిన న్యాయమూర్తి నేరము రుజువు కావడంతో నిందితుడైన బండపల్లి నవీన్ కి పొక్సో కేసులో 20 సంవత్సరాలు జైలు శిక్ష,రూ. 7000 జరిమాన , హత్య కేసులో జీవిత ఖైదు రూ.5000/- విధించారు.
సమాజంలో నేరం చెసిన వారు ఎవరు కుడా శిక్షల నుండి తప్పించుకోలేరని,శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలీసులు,ప్రాసిక్యూషన్ వారు వ్యహాత్మకంగా న్యాయ నిరూపణ, న్యాయ విచారణ జరిపి శిక్షలు పడేల చెస్తారని సూచించారు.
ఈకేసులలో పకడ్బంధిగా దర్యాప్తు జరిపి నిందితుడికి శిక్ష పడేలా కృషి చెసిన పొక్సో కేసులో అప్పటి విచారణ అధికారి డిఎస్పీ వెంకటరమణ,ప్రస్తుత డిఎస్పీ శ్రీనివాసులు,ఎస్.ఐ రమేష్,హత్య కేసులో అప్పటి విచారణ అధికారి ఇన్స్పెక్టర్ వెంకటేష్, ప్రస్తుత ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,గత పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్, కోర్టు మానిటరిశీగ్ ఎస్.ఐ రవీందర్ నాయుడు,కోర్టు కానిస్టేబుల్స్ మహేందర్, లతీఫ్,కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,పొక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల లను జిల్లా ఎస్పీ అభినందిచారు.

# ఉపాధి హామీ కేవలం సంక్షేమ పథకం కాదు!

- గ్రామీణ పేదలు జీవించే హక్కు చట్టం!
- ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు ఆపాలి
- కూలీల హక్కులను కాపాడాలి







**మంథని నియోజక వర్గం, జూన్ 17, ప్రజావాణి:**ఎన్నో ప్రజా పోరాటాలు కార్మిక సంఘాల కృషి ఫలితంగా 2005 లో చట్టంగా రూపుదిద్దుకున్న గ్రామీణ పేదల జీవన భద్రతకు ప్రధాన ఆధారంగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్‌ఆర్‌ఈజీఎస్)ను కేంద్ర ప్రభుత్వం క్రమంగా బలహీనపరిచే విధానాలను పునరాలోచించుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి వారి సమస్యలు, ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకునే ప్రయత్నం చేసింది "ప్రజావాణి".పనులు జరుగుతున్న ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. మండుతున్న ఎండల్లో గంటల తరబడి పనిచేస్తున్న మహిళలు, వృద్ధులు, దినసరి కూలీలకు తాగునీరు, నీడ సదుపాయం, మజ్జిగ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు, విశ్రాంతి కేంద్రాలు వంటి వసతులు తప్పనిసరిగా కల్పించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో వడదెబ్బలు, డీహైడ్రేషన్, రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యలు అధికమవుతున్నాయని అన్నారు. ప్రతి పని ప్రదేశంలో వైద్య సిబ్బందితో పర్యవేక్షణ నిర్వహించాలని కోరారు. 2005లో గ్రామీణ పేదల జీవనోపాధి కోసం కమ్యూనిస్టు పార్టీల దీర్ఘకాల పోరాటాల ఫలితంగా ఉపాధి హామీ చట్టం అమలులోకి వచ్చిందనేది లోక విధితమే. ఈ చట్టం దేశంలో మొదటిసారిగా "పని చేసే హక్కు"ను చట్టబద్ధ హక్కుగా గుర్తించింది. ప్రతి గ్రామీణ కుటుంబానికి సంవత్సరానికి కనీసం 100 రోజుల ఉపాధి కల్పించడం ద్వారా కోట్లాది కుటుంబాలకు ఈ పథకం ఆర్థిక భరోసా కల్పించింది. ముఖ్యంగా రైతు కూలీలు, భూమిలేని పేదలు, చిన్న రైతులు, వలస కూలీలు, మహిళలకు ఈ పథకం జీవనాధారంగా మారింది.అయితే ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు తగ్గించడం, పనిదినాలను పరిమితం చేయడం, కూలీ చెల్లింపుల్లో నెలల తరబడి జాప్యం చేయడం ద్వారా పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తోందని కూలీలు ఆరోపిస్తున్నారు. ఆధార్ ఆధారిత చెల్లింపులు, మొబైల్ యాప్ ద్వారా హాజరు నమోదు వంటి విధానాలు గ్రామీణ ప్రాంతాల్లో తీవ్రమైన సాంకేతిక సమస్యలకు దారితీస్తున్నాయని పేర్కొన్నారు. నెట్వర్క్ సమస్యలు, బయోమెట్రిక్ లోపాల కారణంగా పని చేసిన కూలీల హాజరు నమోదు కాకపోవడం వల్ల వేతనాలు నిలిచిపోతున్నాయని అవేదన వ్యక్తం చేశారు.పని చేసిన తరువాత 15 రోజుల్లోగా కూలి చెల్లించాల్సిన చట్టపరమైన నిబంధన ఉన్నప్పటికీ అనేక ప్రాంతాల్లో వారాలు, నెలల తరబడి డబ్బులు జమ కావడం లేదని చెప్పారు. దీంతో అప్పులపాలై కుటుంబ పోషణ కష్టంగా మారుతోందన్నారు. ఉపాధి హామీ పథకం బలహీనపడితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ సంక్షోభం, ఉపాధి కొరత, అకాల వర్షాలు, కరవు పరిస్థితుల మధ్య ఉపాధి హామీ పథకాన్ని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత 100 రోజుల ఉపాధిని కనీసం 200 రోజులకు పెంచాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు సవరించాలని, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పనుల ఎంపికలో గ్రామసభలకు అధికారం ఇవ్వాలని, అవినీతి అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా అమలు చేయాలని కోరారు. అంతేకాకుండా ఉపాధి హామీ పనులను కేవలం గుంతలు తవ్వే కార్యక్రమాలకే పరిమితం చేయకుండా చెరువుల పునరుద్ధరణ, భూసార పరిరక్షణ, వర్షపు నీటి సంరక్షణ, గ్రామీణ రహదారులు, పశుగ్రాస అభివృద్ధి, వ్యవసాయ అనుబంధ పనులకు అనుసంధానం చేయాలని సూచించారు. దీంతో గ్రామీణాభివృద్ధికి తోడ్పాటుతో పాటు శాశ్వత ఆస్తుల సృష్టి సాధ్యమవుతుందని పేర్కొన్నారు."ఉపాధి హామీ పథకం కేవలం సంక్షేమ పథకం కాదు.. ఇది గ్రామీణ పేదల జీవించే హక్కును కాపాడే చట్టం అని కూలీలు ఘంటా పతంగా చెబుతున్నారు. కూలీల హక్కులను పరిరక్షించేందుకు అవసరమైతే జిల్లావ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని కార్మిక సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు.

# విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం పంపిణీ



**బెజ్జంకి,జూన్ 17(ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు మరియు స్కూల్ యూనిఫాంలను గ్రామ సర్పంచ్ ఎర్రల జానకి రాజు ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్రల జానకి రాజు మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ప్రతి విద్యార్థి చదువునే లక్ష్యంగా పెట్టుకుని భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ,ప్రభుత్వం సకాలంలో పుస్తకాలు, యూనిఫాంలు అందజేయడం వల్ల పేద విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేట్ పాఠశాల యజమాన్యాలతో ప్రత్యేక సమావేశం



**ప్రజావాణి ప్రతినిధి బీర్కూర్ :** బీర్కూర్ మండలంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) వెంకన్న విద్యాశాఖ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు విరుద్ధంగా ఏ పాఠశాల యాజమాన్యం వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.విద్యార్థుల నుంచి నోట్‌బుక్స్, యూనిఫాంలు, అధిక ఫీజులు లేదా డొనేషన్లు బలవంతంగా వసూలు చేయడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘిస్తూ తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపే చర్యలకు పాల్పడితే సంబంధిత పాఠశాలలపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే విద్యా శాఖ నిబంధనలను అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేసి, చట్టపరమైన శిక్షలు విధించేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా పాటించి, విద్యార్థులు మరియు తల్లిదండ్రుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వ్యవహరించాలని ఎంఈవో వెంకన్న సూచించారు.

# TYJF విజయం.. జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలంటూ విద్యాశాఖ ఆదేశాలు



**మన సమగ్ర ప్రజావాణి జూన్ 17 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (TYJF ) నిరంతర కృషి ఫలితంగా సంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించే దిశగా కీలక ముందడుగు పడింది. వివిధ జర్నలిస్టు సంఘాల వినతుల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్. రోహిణి జిల్లాలోని ప్రైవేట్ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాలకు ప్రత్యేక లేఖ జారీ చేశారు.జర్నలిస్టుల పిల్లలకు సాధ్యమైనంత మేర ఉచిత విద్య అందించాలని పాఠశాలల కరస్పాండెంట్లు, యాజమాన్యాలను కోరారు. జర్నలిస్టు సమాజానికి ప్రోత్సాహకంగా ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా TYJF రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్ రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్, విద్యాశాఖకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం టీజేఎఫ్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు.జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని TYJF నాయకులు కోరారు.

# తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (TYJF) రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా అబ్దుల్ జబ్బార్ నియామకం



**మన సమగ్ర ప్రజావాణి జూన్ 17 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డిలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో సిర్గాపూర్ మండలానికి చెందిన అబ్దుల్ జబ్బార్‌ను రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక ధృవపత్రం (సర్టిఫికేట్)తో పాటు అధికారిక ఐడీ కార్డు మరియు హెల్త్ కార్డును అందజేశారు.ఈ కార్యక్రమంలో TYJF రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్ రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ తాటికొండ వెంకటేశం, రాష్ట్ర కోశాధికారి యాల్ మమత, ఆర్గనైజేషన్ సెక్రటరీ జగత్ కృష్ణ, ఉద్యమకారుడు బీరయ్య యాదవ్, తెలంగాణ యువజన సంఘం అధ్యక్షుడు కూన వేణుగోపాల్, మున్సిపల్ వాయిస్ ఛైర్మన్ చిట్టిబాబు, పలువురు విలేకరులు మరియు TYJF సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే సంస్థ ప్రధాన లక్ష్యమని, అందులో భాగంగానే సభ్యులకు హెల్త్ కార్డులు, ఐడీ కార్డులు అందజేస్తున్నామని తెలిపారు. అబ్దుల్ జబ్బార్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా సంస్థ అభివృద్ధికి, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.అబ్దుల్ జబ్బార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన టీజేఎఫ్ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం నిరంతరం సేవలందిస్తానని పేర్కొన్నారు.

# లారీ ఢీకొని డివైడర్ కరాబ్...

- రెండు రోజులైనా పట్టించుకోని మున్సిపల్ అధికారులు.
- అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అంటున్న స్థానికులు.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 17:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పురపాలక సంఘం పరిధిలోని స్థానిక జిల్లా కోర్టు ముందు గత రెండు రోజుల క్రితం లారీ అదుపు తప్పి డివైడర్ ను ఢీకొట్టడం తో డివైడర్ కాస్త పగిలి పోయి డ్యామేజ్ అయిందన్న విషయం అందరికీ తెలిసిందే. కానీ యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పురపాలక సంఘం అధికారులు చైర్మన్ , వైస్ చైర్మన్ ల నిర్లక్ష్య వైఖరికి వాహన దారులు ఇబ్బంది పడు తున్నట్లు చెబుతున్నారు. హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై రెండు రోజులుగా వాహనాలు ఇబ్బంది పడుతున్న నిమ్మకు నీరెత్తినట్టుగా మున్సిపల్ అధికారుల తీరును చూసి స్థానిక పరిసర ప్రాంత ప్రజలు వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా డ్యామేజ్ అయిన డివైడర్ కు మరమ్మత్తులు చేసి వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని పట్టణ ప్రజలు మున్సిపల్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# భీమేశ్వర స్వామివారి సేవలో కరీంనగర్ ఎమ్మెల్యే....!



**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జూలై -17 (ప్రజావాణి)** ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి. నరసింహస్వామి.రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ కుటుంబ సమేతంగా బుధవారం రోజున దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కి ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో, స్వస్తి వచనాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు.అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ డీఈవో భాస్కర శర్మ స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందజేసి సత్కరించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలోని శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక మొక్కులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ జి. శ్రావణ్ కుమార్, ప్రోటోకాల్ అండ్ టెంపుల్ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ, నూగురి నరేందర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ గౌతమ్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో అక్షరాభ్యాసం

- "అమ్మ మాట అంగన్వాడి బాట"లో భాగంగా కార్యక్రమం




**రాయికల్; జూన్ 17 (ప్రజావాణి):** రాయికల్ మండలం చెర్లా కొండాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం "అమ్మ మాట అంగన్వాడీ బాట" కార్యక్రమంలో భాగంగా 3 సంవత్సరాల చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ దేవుని రవి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులతో అక్షరాలు దిద్దించారు.చిన్నారుల భవిష్యత్తుకు విద్యయే బంగారు బాట అని, ప్రతి తల్లి తన 3 ఏళ్ల బిడ్డను అంగన్వాడీ ప్రీస్కూల్‌లో చేర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అనూహ్య, అంగన్వాడీ టీచర్ సఫియా, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి: సర్పంచ్ మోర్లే పార్వతి



**ప్రాజావాణి, జూన్ 17, కౌటాల:** కన్నెపల్లి గ్రామానికి చెందిన పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసి, శాలువాలతో సత్కరించి వారి విజయాలను అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ మోర్లె పార్వతి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యను ఆయుధంగా చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోర్లె సమత, హెచ్ఎం పెద్దూరి అనూష, పంచాయతీ కార్యదర్శి తొడుపునూరి సాయికృష్ణ, వార్డు సభ్యులు చెన్నూరి తిరుమలేష్, మోర్లె వనిత, యువ నాయకులు మోర్లె పాండురంగ్, మోర్లె రాజు, జునారి భీంరావ్, లెండుగూరె గణపతి, మండదే విజయ్, గ్రామ పెద్దలు మోర్లె పద్మ, మోర్లె నాగేష్, ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్థాయిలో విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని సన్మానించడం అభినందనీయమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపడంతో పాటు విద్యా రంగంలో ఉన్నత విజయాలు సాధించేందుకు ప్రేరణగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# మంథని నియోజకవర్గానికి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద రూ.5.25 కోట్ల నిధులు మంజూరు



**మంథని నియోజక వర్గం, జూన్ 17, ప్రజావాణి:** మంథని నియోజకవర్గంలోని పెద్దపల్లి జిల్లా పరిధిలోని ఐదు మండలాల్లో నూతన గ్రామపంచాయతీ భవనాలు, సీసీ రోడ్లు, డ్రైన్లు తదితర అభివృద్ధి పనుల కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం జి ఎం ఆర్.జి.ఎస్) కింద రూ.5 కోట్ల 25 లక్షల నిధులను తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. ఇందులో మంథని మండలానికి రూ.2.55 కోట్లు, రామగిరి మండలానికి రూ.90 లక్షలు, ముత్తారం మండలానికి రూ.80 లక్షలు, కమాన్‌పూర్ మండలానికి రూ.60 లక్షలు, పాలకుర్తి మండలానికి రూ.20 లక్షలు కేటాయించారు. అదనంగా ముత్తారం మండలంలోని ధర్యాపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో గ్రామీణ మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నిధుల మంజూరుకు మంత్రి శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామపంచాయతీ సర్పంచులు, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ సరస్వతీ విద్యా మందిర్‌లో ఘనంగా గాయత్రీ యజ్ఞం



**ఆర్మూర్ టౌన్, జూన్ 17 (ప్రజావాణి):** ఆర్మూర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో గల శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో బుధవారం గాయత్రీ యజ్ఞాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి, మంచి సంస్కారాలు, ఆధ్యాత్మిక చింతన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన యజ్ఞంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని గాయత్రీ మంత్ర జపం చేశారు. యజ్ఞం వల్ల మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, సత్ప్రవర్తన అలవడతాయని, భారతీయ సంస్కృతి పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రవినాథ్, పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుడు వంశీకృష్ణ, కార్యదర్శి ప్రసన్న గౌడ్, ఉపాధ్యక్షులు కిరణ్, నితిన్, శ్రీనివాస్, మేనేజ్మెంట్ సభ్యులు భాను తేజ్, అభిమన్యు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రసాదాలను పంపిణీ చేశారు. యజ్ఞం విజయవంతంగా నిర్వహించినందుకు పాఠశాల యాజమాన్యాన్ని పలువురు అభినందించారు.

# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**రాయికల్; జూన్ 17 (ప్రజావాణి):** నూతన విద్యా సంవత్సరం 2026-27 సందర్భంగా రాయికల్ మండలంలోని భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు బుధవారం సర్పంచ్ గుర్రం భావన మహేందర్,ఉప సర్పంచ్ మూగల సంజీవ్ చారి చేతుల మీదుగా ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బొల్లె చిన్నయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ, గత సంవత్సరం సాధించిన ఫలితాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ సంవత్సరం ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని,ఉపాధ్యాయుల సేవలను 100 శాతం వాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ,సహబజ్ హుస్సేన్, వేణుగోపాల్, సురేష్, కమారుద్దీన్, రాజగోపాల్, పుష్పలత, భవాని, శైలజ,వంశీధర్ రావు, ఓఎస్ సాయబు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం



**రాయికల్, జూన్ 17 (ప్రజావాణి):** రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి లావణ్య-జగన్, అమరకొండ దివ్య-కీ.శే. నరేష్ మరియు రామాజీపేట గ్రామానికి చెందిన పోతు జమున-శ్రవణ్ కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకమని, లబ్ధిదారులు నూతన గృహాల్లో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బెజ్జంకి మోహన్, భావన మహేందర్, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, కోల శ్రీనివాస్, రవీందర్ రావు, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, సురేందర్ నాయక్, నిమ్మల శేఖర్ రెడ్డి, జక్కుల చంద్రశేఖర్, నారాయణ, మోహన్ రెడ్డి, విజయ్, ప్రసాద్, సాగర్, హరీష్, భరత్ రెడ్డి, మోహన్, వంశీ కృష్ణ, మధు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా రావికంటి రామయ్య జయంతి

**మంథని నియోజకవర్గం, జూన్ 17, ప్రజావాణి :** మంత్రకూట వేమన, ప్రజాకవి,రావికంటి రామయ్య గుప్త 90వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. మంథనిలోని వారి కాంస్య విగ్రహానికి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మంథని మున్సిపల్ ఛైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు శశి భూషణ్ కాచే, ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి కొమురవెల్లి విజయ్ కుమార్, ఆర్య వైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు ఎల్లంకి వంశీధర్ , రావికంటి రామయ్య తనయుడు,సీనియర్ జర్నలిస్ట్ రావికంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంథని విద్యార్థి యువత వ్యవస్థాపకుడు కొండేల మారుతి ఆధ్వర్యంలో రావికంటి రామయ్య గుప్త సంస్మరణ సభ జరిగింది. ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల నియమితులైన కొమురవెల్లి విజయ్ కుమార్ ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

రామయ్య కీర్తి అజరామరం : మున్సిపల్ ఛైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ కవిత్వం, సాహిత్యం ద్వారా ప్రజలను చైతన్య పరిచిన రావికంటి రామయ్య కీర్తి అజరామరంగా నిలిచిపోతుందని మంథని మున్సిపల్ ఛైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ అన్నారు. ప్రజాకవిగా పేరొందిన ఆయన జయంతి,వర్ధంతి కార్యక్రమాలను ఆర్య వైశ్య సంఘం నిర్వహించడం హర్షణీయమని ఆయన అన్నారు.

మహామహుల నిలయం మంథని



మంథని గడ్డ అనేక మంది మహామహులకు జన్మనిచ్చిందని జిల్లా పెన్షనర్ల సంఘం అసోసియేట్ అధ్యక్షుడు రామడుగు మారుతి అన్నారు. వారందరి జయంతి,వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించడానికి ఒక కమిటీ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. వారిని స్మరించడం ద్వారా భావితరాలు స్ఫూర్తి పొందుతాయని అభిప్రాయపడ్డారు. వారి చరిత్రను అక్షరబద్ధం చేయాల్సిన అవసరం ఉందని రావికంటి శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమ నిర్వాహకుడు కొండేటి మారుతి మాట్లాడుతూ రావి కంటి రామయ్య ఉపాధ్యాయుడిగా,కవిగా తనదైన ముద్ర వేశారన్నారు. మంథని ప్రముఖుల చరిత్రను వెలుగులోకి తీసుకు



రావడానికి చాలా కాలంగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. కొమురవెల్లి విజయ్ కుమార్,సత్యనారాయణ, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఆజంఖాన్,రావికంటి సదానందం,మాడిశెట్టి సుదర్శన్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మూలనపడ్డ వాటర్ ప్లాంట్‌కు మోక్షం...!

- త్వరలోనే పునరుద్ధరిస్తామన్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.
- ఆది శ్రీనివాస్ ఆదేశాలతో 11వ వార్డులో చైర్మన్ పర్యటన.
- 11వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణానికి కొలతలు.. త్వరలోనే పనులు ప్రారంభం.
- ప్రజా పాలన సభల సమస్యలపై తక్షణ స్పందన.. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చైర్మన్ పుల్కం రాజులపై ప్రజల హర్షం.

**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జూలై -17 (ప్రజావాణి)** ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి. నరసింహస్వామి.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా మరియు ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రధాన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్పష్టం చేశారు. ఇటీవల పట్టణంలో నిర్వహించిన 'ప్రజా పాలన - పట్టణ ప్రణాళిక' వార్డు సభలో 11వ వార్డుకు సంబంధించిన దీర్ఘకాలిక తాగునీటి ఎద్దడి, అంతర్గత రహదారుల దుస్థితిపై స్థానిక కౌన్సిలర్ వెంగల అనిత శ్రీకాంత్‌తో పాటు వార్డు నాయకులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై తక్షణమే స్పందించిన ప్రభుత్వ విప్, తానే స్వయంగా చొరవ తీసుకుని క్షేత్రస్థాయికి వెళ్లి ఆయా సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా యుద్ధప్రాతిపదికన పరిష్కార మార్గాలు కనుగొనాలని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజును ఆదేశించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు బుధవారం 11వ వార్డులో మున్సిపల్ ఉన్నతాధికారులు, సిబ్బందితో కలిసి విస్తృతంగా పర్యటించారు. గత కొంతకాలంగా సాంకేతిక మరియు కొన్ని అనివార్య కారణాల వల్ల పూర్తిగా మూలనపడ్డ స్థానిక మంచినీటి వాటర్ ప్లాంట్‌ను కౌన్సిలర్ వెంగల అనిత శ్రీకాంత్‌తో కలిసి ఆయన పరిశీలించారు. వేసవి కాలంతో పాటు సాధారణ రోజుల్లోనూ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే ఈ ప్లాంట్ పునరుద్ధరణ ఎంతో అవసరమని చైర్మన్ అభిప్రాయపడ్డారు. ఈ మంచినీటి ప్లాంట్‌కు త్వరలోనే మోక్షం కల్పించి, పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టి ప్రజల తాగునీటి అవసరాలకు అనుగుణంగా అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన నిధుల మంజూరుకు అవసరమైన చర్యలు వేగవంతం చేయాలన్నారు.

అనంతరం వార్డులోని పలు వీధులు, గల్లీలలో పర్యటించిన మున్సిపల్ చైర్మన్, స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారు నిత్యం ఎదుర్కొంటున్న డ్రైనేజీ, రహదారుల ఇబ్బందులను అడిగి





తెలుసుకున్నారు. ముఖ్యంగా అంతర్గత రహదారులు పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారిన దుస్థితిని స్వయంగా గమనించిన ఆయన, సీసీ రోడ్ల నిర్మాణాలపై మున్సిపల్ ఏఈతో చర్చించారు. వెంటనే రంగంలోకి దిగి సంబంధిత ప్రాంతాల్లో కొత్త రోడ్ల నిర్మాణానికి అవసరమైన కొలతలు తీసుకునే కార్యక్రమాన్ని అధికారులతో కలిసి దగ్గరుండి నిర్వహించారు. వార్డు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని, త్వరలోనే అవసరమైన నిధులు మంజూరు చేయించి సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగంగా ప్రారంభిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. పట్టణ ప్రగతిలో భాగంగా వార్డు సభల ద్వారా వచ్చిన ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధ చూపడం, ఎమ్మెల్యే ఆదేశించిన వెంటనే మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు క్షేత్రస్థాయికి వచ్చి తక్షణమే స్పందించడం పట్ల 11వ వార్డు స్థానిక ప్రజలు మరియు మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు పీర్ మొహమ్మద్, మున్సిపల్ ఏఈ అనన్య, స్థానిక వార్డు ముఖ్య నాయకులు, మున్సిపల్ అధికారులు, వార్డు సిబ్బంది మరియు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# బంగారు పుష్పాలతో శ్రీవారికి అష్టదళ పాదపద్మార్చన...

- వైభవోపేతంగా శ్రీనివాసుడి నిత్య కళ్యాణం.
- నయనానందకరంగా స్వర్ణగిరీశునికి తీరు వీది ఉత్సవ సేవ.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 17** తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బుధ వారం రోజు ఉదయం 108 బంగారు పుష్పాలతో అష్టాదశ పద్మార్చన సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవాన్ని ఆలయ ప్రదాన ఆర్చకులు దిట్టకవి శ్రవణా చార్యులు దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. సుప్రభాత సేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని భక్తులకు కల్పించారు. ఉదయం 5:45 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థంను బంగారు బావి నుండి శ్రద్ధాభక్తులతో తీసుకు వచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మణిమయ శోభిత స్వర్ణాభరణాలతో , పరిమళభరిత పుష్ప మాలలతో శోభాయ మానంగా అలంకరించి వేయి నామాలతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. సకల దోష నివారణార్థం ఆలయ అర్చకులు శ్రీ సుదర్శన నారసింహ హవనాన్ని ఘనంగా నిర్వహించారు. బుధ వారం సందర్భంగా



స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదార విందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో , శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవను నిర్వహించారు. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశు లయ్యారు. స్వామి వారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 2500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 గంటలకు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడ వీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు శ్రీ





స్వామివారిని పలువురు ప్రముఖులు దర్శించు కున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# గంజాయి నిర్మూల లక్ష్యంగా నార్కోటి డాగ్ రోలెక్స్ తనిఖీలు: చిలుకూరు ఎస్ఐ హనుమా నాయక్



**చిలుకూరు జూన్17 (ప్రజావాణి) :** చిలుకూరు మండల కేంద్రంలోని పాఠశాలలో, కళాశాల యందు జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది ఈరోజు పరిధిలోని గ్లోబస్ ,గెట్ ఇంజనీరింగ్ కాలేజీలో గంజాయి నిర్మూలన లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ తో విస్తృత తనిఖీలు నిర్వహించాము అని ఎస్ఐ హనుమా నాయక్ తెలిపారు. గాంజా లాంటి మాదకద్రవ్యాల నిర్మూలన గుర్తింపు లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తో మండల కేంద్రంలో హోటల్స్, టీ దుకాణాలు, మెడికల్ దుకాణాలు, కూరగాయల దుకాణాలు, బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు, సోదాలు నిర్వహించామని అన్నారు. ప్రస్తుత సమాజంలో గాంజాయి లాంటి మాదకద్రవ్యం మన విద్యావ్యవస్థని, యువతని సమాజాన్ని పట్టిపీడిస్తుందని దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉండాలని అన్నారు. దీనిలో భాగంగానే విస్తృత తనిఖీలు నిర్వహించామని. డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని సూచించారు. ఎవరైనా గంజాయి ఉపయోగించేవారు ఉన్నా సరఫరా చేసేవారు ఉన్నా అలాంటి వారి సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల నిర్వాహకులు బాదే.లింగయ్య,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో సుందిల్ల గ్రామానికి నిధుల వరద...

- కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై గ్రామస్థుల హర్షం.
- గ్రామ అభివృద్ధికి రూ.10 లక్షల నిధులు మంజూరు.
- మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం.
- అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్న ద సర్పంచ్ నరేందర్ రెడ్డి.
- అభివృద్ధి అంటే కాంగ్రెస్..కాంగ్రెస్ అంటే అభివృద్ధి.
- గ్రామ శాఖ అధ్యక్షుడు గర్రేపల్లి ప్రవీణ్ గౌడ్.









**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూన్ 17**ప్రజా ప్రభుత్వంలో సుందిల్ల గ్రామం అభివృద్ధి బాటలో వేగంగా ముందుకు సాగుతోందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.గ్రామ పంచాయతీ నిధుల నుండి కార్యాలయ ప్రహరీ గోడ నిర్మాణం,గ్రామంలోని రోడ్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం తాజాగా రూ.10 లక్షల నిధులు మంజూరు చేయడంతో బుధవారం భూమిపూజ కార్యక్రమాన్ని సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు గర్రేపల్లి ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాలాభిషేకం నిర్వహించి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుందిల్ల గ్రామ అభివృద్ధి కోసం సుమారు రూ.రెండు కోట్ల మేర నిధులు మంజూరయ్యాయని గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి తెలిపారు.గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను పారదర్శకంగా వినియోగించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని,గత ప్రభుత్వంలా మాటలు కాదు చేతలతో చేసి చూపించే ప్రభుత్వమని అభివృద్ధిలో భాగంగా ఎక్కడ అవినీతికి తావు లేకుండా పూర్తి పారదర్శకతతో చిత్తశుద్ధితో పనిచేస్తామని,గత ప్రభుత్వ నాయకుల్లా కేవలం పదవుల కోసం ఎన్నికల వేళా గ్రామాల్లో తిరుగుతూ నాలుగురోజులు హడావిడి చేస్తూ ప్రజలకు మాయమాటలు చెప్పి మభ్యపెడుతూ ఓట్లు దండుకుని ఎన్నికలు ముగిసి పదవి రాగానే పట్టణాలలో ఉంటూ పరిపాలన చేసే సాంప్రదాయం మా నాయకులది కాదని,నిత్యం ప్రజల్లో,గ్రామంలో ఉంటూ గ్రామస్థులతో మమేకమై ప్రజలకు సేవకుడిగా గ్రామ సమస్యలపై దృష్టి సారిస్తూ, అభివృద్ధే లక్ష్యంగా చిత్తశుద్ధితో పని చేస్తామని అన్నారు.

అలాగే గ్రామ శాఖ అధ్యక్షుడు గర్రేపల్లి ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ...మంథని నియోజక వర్గం అభివృద్ధికి మారుపేరు మంత్రి శ్రీధర్ బాబు,తెలంగాణ టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబులని అన్నారు.గత ప్రభుత్వంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా అవినీతి,అక్రమాలు,కబ్జాలు, భూ కుంభకోణాలతో, దోచుకో దాచుకో అనే ధోరణిలో గ్రామాన్ని ఆర్థిక దోపిడి చేశార న్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ వార్డు సభ్యులు, దేవాలయ చైర్మెన్,పాలక వర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు,యువకులు, మహిళలు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి తమ మద్దతు తెలిపారు.

# మైనర్ బాలికపై అత్యాచారం వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

- బిజెపి మండల అధ్యక్షులు భరత్

**ప్రజావాణి వేములపల్లి జూన్ 17**ఈరోజు వేములపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద మైనర్ బాలికపై అత్యాచారం అత్యాయత్నం చేసిన గౌస్ పాషా, దిష్టిబొమ్మ దగ్గం చేశారు అనంతరం మండల తహసిల్దార్ హేమలత,కు విషయంలో ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్, మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కేంద్రంలో గత కొద్ది రోజుల క్రితం బీసీ రజక కులానికిచెందిన అభం శుభం తెలియని చిన్నారిపై అత్యాచారం చేసి అనంతరం మూడవ అంతస్తు నుండి కిందకు తోసి హత్య యత్నం చేసిన గౌస్ పాషా పై కఠిన చర్యలు తీసుకొని సమాజంలో ఇలాంటివి మరల తిరిగి పునవృత్తం కాకుండా




ప్రజలకు అవగాహన పెంచేలా ప్రభుత్వం వెంటనే నిందితునిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .మరియు కేసు నీరు కార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని మరియు ముద్దాయిని జైల్లో బిర్యాని పెట్టు మేపుతూన్నారు ఎందుకని, దిశా నిర్భయ, కేసు విషయాల్లో ఏ విధంగా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించిందో అదే విధంగా ఖమ్మం కేసులో కూడా కఠినంగా వ్యవహరించాలని పూర్తి సాక్ష్యాలు ఆధారాలు లభించినప్పటికీ కూడా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు,బాలిక కు న్యాయం జరిగేలా అదే విధంగానిందితుడిని ఎన్కౌంటర్ చేసినప్పుడే సమాజం గర్వించ విధంగా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చిర్ర సాంబమూర్తి,కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చల మల్ల సీతారాం రెడ్డి, జవ్వాజి సత్యనారాయణ, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి పందిరి భాగ్యమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు బుల్లెద్దు లవయ్య, మండల ప్రధాన కార్యదర్శి పెదమాం ప్రసాద్, మండల నాయకులు ఈట మహేష్, పేరం విలేఖర్,పెదమాం వెంకటేశ్వర్లు, ఆలకుంట్ల మధు, దొండ విజయ్, కుంచం మహేష్, సంతోష్, జగినాల చరణ్,పాలడుగు శంకర్, సంతోష్ నాయక్, నిమ్మనుకోటి రవి, శ్రీరామోజు సతీష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల చెంతకే సంక్షేమ ఫలాలు

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- వెల్గటూర్‌లో రూ.31 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ
- గత ప్రభుత్వంలో ఇబ్బందులు.. ప్రజా ప్రభుత్వంలో స్థానికంగానే సేవలు
- బాధితులకు అండగా ఉంటాం.. ఈత వనం దగ్ధ ఘటనపై మంత్రి హామీ





**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, వెల్గటూర్ జూన్ 17 (ప్రజావాణి):**గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల కోసం లబ్ధిదారులు కరీంనగర్ వరకు వెళ్లి ఇబ్బందులు పడాల్సి వచ్చేదని, కానీ ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో ధర్మపురి నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లోనే నేరుగా చెక్కులను అందజేస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.బుధవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నలుగురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను, 91 మంది లబ్ధిదారులకు రూ. 31 లక్షల 3 వేల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గతంలో చెక్కుల పంపిణీ కరీంనగర్‌లో జరగడం వల్ల పేద ప్రజలపై ఆర్థికంగా, ప్రయాణ పరంగా తీవ్ర భారం పడేదన్నారు. దాన్ని గమనించిన తమ ప్రభుత్వం, ఇప్పుడు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌తో పాటు సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానికంగానే అందిస్తూ పేదలకు అండగా నిలుస్తోందని స్పష్టం చేశారు. "మొదటి విడతగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లు పూర్తి కావడానికి వచ్చాయి. ఆ ఇళ్ల గృహ ప్రవేశాలకు వెళ్లినప్పుడు పేదల ముఖాల్లో కనిపిస్తున్న ఆనందమే మా ప్రభుత్వానికి కొలమానం.రానున్న రోజుల్లో అర్హులైన మరి కొంత మందికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రకటించారు. అనంతరం వెల్గటూర్ మండలం జగదేవ్‌పేట గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తూ దగ్ధమైన ఈత వనాన్ని మంత్రి పరిశీలించారు. అగ్నిప్రమాదం జరిగిన తీరును, వాటిల్లిన నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన గౌడన్నలకు ప్రభుత్వ పరంగా అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. జగదేవుపేట గ్రామంలో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, పెద్దమ్మ ఆలయ ప్రాంగణంలో బోరుబావి తవ్వించాలని, అలాగే ఎస్సీ కమ్యూనిటీ హాల్ పెండింగ్ పనులను పూర్తి చేయాలని గ్రామస్తులు మంత్రిని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి.. స్థానికులు కోరిన సమస్యలన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తానని, పెండింగ్ పనులను పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాల అధ్యక్షులు తాటిపర్తి శైలెందర్ రెడ్డి, గెళు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కంధికట్ల రాజేశం, సర్పంచుల కొంగల జగదీశ్వర్ రెడ్డి, జీ రెడ్డి మహేందర్ రెడ్డి, సింగిరెడ్డి లింగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సందీప్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమంలో సర్పంచ్ బాల పోశయ్య

**ప్రజావాణి,నంగునూరు, జూన్ 17:**చిన్నారుల సమగ్ర వికాసానికి అంగన్వాడి కేంద్రాలు పునాది వంటివని నంగునూరు గ్రామ సర్పంచ్ సానాదుల బాల పోశయ్య అన్నారు. బుధవారం నంగునూరు మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం-6లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "అమ్మ మాట - అంగన్వాడి బాట" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పూర్వ ప్రాథమిక విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించి,చిన్నారుల విద్యాభ్యాసానికి శుభారంభం చేశారు. అలాగే ఈసీసీఈ (ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్) దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నారులతో పాటలు, ఆటలు, విద్యా సంబంధిత కార్యకలాపాలు చేపట్టి వారి ప్రతిభను ప్రోత్సహించారు.సర్పంచ్ బాల పోశయ్య మాట్లాడుతూ, చిన్నారుల శారీరక, మానసిక, మేధో వికాసానికి అంగన్వాడి కేంద్రాలు ఎంతో దోహదపడుతు న్నాయని తెలిపారు.







తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపించి ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కోల శ్రీధర్ గౌడ్, అంగన్వాడి టీచర్ సుద్దాల లక్ష్మి, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారులకు విద్యా సామగ్రిని అందజేసి వారి ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.

# గిరిజన నిరుద్యోగులకు న్యాయం చేయాలి,

- వెంటనే రాష్ట్రంలో వున్నా ఐటీడిఏ ల ద్వారా ప్రత్యేక గిరిజన, ఏజెన్సీ డిఎస్సి ని నిర్వహించాలి,..
- గిరిజన శక్తి భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు భూక్యా.రాంబాబు నాయక్ డిమాండ్:



**బూర్గంపాడుమండలం/ ప్రజావాణి/జూన్ 17..** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత ఎన్నో సంవత్సరాలుగా ఏజెన్సీ డీఎస్సీ నిర్వహించక పోవడం వలన జిల్లాలోని నిరుద్యోగులు తీవ్ర నిరాశతో ఉన్నారన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అనేక ఖాళీలు ఉన్నా కూడా ప్రభుత్వం వాటిని భర్తీ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఉపాధ్యాయ విద్యను అభ్యసించిన నిరుద్యోగులు తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను పూర్తిగా ఏజెన్సీ ప్రాంత గిరిజన వాసులతోనే 100% నింపాలన్నారు. ఏజెన్సీ చట్టాల ప్రకారం ఉపాధ్యాయ పోస్టులను జపూర్తిగా 100% స్థానికంగా ఉన్న నిరుద్యోగులతోనే నింపాలనన్నారు. లేనియెడల దశలవారీగా ఐ టీ డి ఏ లను ముట్టడిస్తామన్నారు. ఏజెన్సీలో భర్తీ చేయబోయే పోస్టులకు నాన్ లోకల్ వారు లేకుండా చూడాలన్నారు. ఏజెన్సీలో ఏజెన్సీ అలవెన్స్ తో జీతభత్యాలు పొందుతున్నటువంటి అధికారులు ఏజెన్సీ వాసుల కోసం కృషి చేయకపోవడం బాధాకరమన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో మొత్తం ఉన్న మొత్తం ఖాళీలను తెలియజేసి ప్రకటన విడుదల చేయాలన్నారు. తక్షణమే స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు.ప్రభుత్వం ఐటిడిఏ అధికారులు సానుకూలంగా స్పందించాలన్నారు.

# విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్స్ పంపిణీ



**రాయికల్ ;జూన్ 17(ప్రజావాణి) :** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌ను బుధవారం పంపిణీ చేశారు.పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఉచిత పుస్తకాలు, యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజనం వంటి పథకాలతో పేద విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపించి చదివించాలని కోరారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు సదాశివ్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందజేస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్



**బెజ్జంకి, జూన్ 17(ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో వడ్లూరి సుమనశ్రీ-చందు దంపతుల నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం మరియు అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు శాశ్వత గృహ వసతి కల్పించడం జరుగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, మాజీ టెంపుల్ కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్, వార్డు సభ్యులు ఎలిగే సతీష్, పర్స సంతోష్, ఐలేని మహేందర్ రెడ్డి, పూర్మ నారాయణ రెడ్డి, గుబిరే చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవానికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- బీఆర్ఎస్ హయాంలో పేదల సంక్షేమం శూన్యం
- కొండాపూర్ గ్రామంలో 9 ఇందిరమ్మ ఇళ్లకు మంత్రి సమక్షంలో గృహప్రవేశాలు



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి జూన్ 17 (ప్రజావాణి):**ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి పేదవాడి సొంతింటి కలనూ నిజం చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో బుధవారం నూతనంగా నిర్మించిన 9 ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మంత్రి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ..... గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. పదేళ్ల పాలనలో పేదలకు ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కూడా కట్టించి ఇవ్వలేదని విమర్శించారు. "ధర్మపురి నియోజకవర్గాన్ని నియంతలా ఏలిన కొప్పుల ఈశ్వర్, తన హయాంలో ఏనాడైనా ఏదైనా గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్నారా?" అని మంత్రి ప్రశ్నించారు.ప్రస్తుత ప్రభుత్వం పేదల కోసం ప్రతిష్టాత్మకంగా ఇళ్లు నిర్మిస్తుంటే, బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక విషం కక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి దళారీ వ్యవస్థకు తావులేదని, లబ్ధిదారుల ఖాతాల్లోకే ప్రభుత్వం నేరుగా నిధులను జమ చేస్తోందని మంత్రి వివరించారు. ప్రజాప్రతినిధిగా ఇలాంటి శుభకార్యాల్లో పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గృహప్రవేశాల అనంతరం కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన మంత్రి, అక్కడ ఏర్పాటు చేసిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు స్వయంగా ఆయన చేతులమీదుగా అక్షరాలను దిద్దించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ వెల్గటూర్ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, దొంగ రాజిరెడ్డి, ఎండపల్లి మండల అధ్యక్షులు గెల్లు చంద్రశేఖర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేశం, సింగిల్ విండో చైర్మన్ గూడ రాంరెడ్డి, స్థానిక ఉపసర్పంచ్ విజయ్, సర్పంచ్ లు మల్లేశం, లావణ్య -మొగిలి, నాయకులు తిరుపతి, సోమిశెట్టి రమేష్, గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్, పోలోజ్ శ్రీనివాస్, శ్రావణ్ రెడ్డి, జితేందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య సర్పంచ్ యాట సుధాకర్



**చెన్నారావుపేట జూన్ 17 ప్రజావాణి** మండల కేంద్రంలోని జల్లి స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హెచ్ఎం పి.వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ యాట సుధాకర్ విద్యార్థులకు పుస్తకాలను అందజేసి మాట్లాడుతూ..ప్రభుత్వ బడుల్లో అర్హత గల ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య, కంప్యూటర్ శిక్షణ, ఉచిత యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం లభిస్తాయన్నారు. విద్యార్థులంతా ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బడిబాట ద్వారా విద్యార్థుల చేరికలను పెంచాలని,విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించేలా ప్రోత్సహిస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఈర్య, పూర్వ విద్యార్థి మోహన్, ఉపాధ్యాయులు అశోక్,లక్ష్మయ్య, అనిత,బిక్షపతి,శ్రీనివాస్,కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచ్‌ల సమస్యలను క్యాబినెట్ దృష్టికి తీసుకెళ్తాం

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి, జూన్ 17 (ప్రజావాణి):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో బుధవారం రోజున నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ఉపసర్పంచ్‌ల ఫోరం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలపై పలు డిమాండ్లను విన్నవిస్తూ మంత్రికి వినతిపత్రాన్ని అందజేశారు. ఉపసర్పంచ్‌లకు ప్రస్తుతం ఉన్న చెక్ పవర్‌ను ఎలాంటి ఆటంకాలు లేకుండా యధావిధిగా కొనసాగించాలి. ఉపసర్పంచ్‌లకు రూ. 5 వేలు, అలాగే వార్డు సభ్యులకు రూ. 3వేల గౌరవ వేతనాన్ని అధించాలని, గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ శిలాఫలకాలపై ఉపసర్పంచ్‌ల, వార్డు సభ్యుల పేర్లను తప్పనిసరిగా ముద్రించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యలన్నింటినీ రేపు జరగబోయే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో చర్చించి, తగిన పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి మేరుగు జంపన్న (జానీ), జిల్లా అధ్యక్షులు ముత్యాల స్వామి, జిల్లా కన్వీనర్ గురిజాల బుచ్చిరెడ్డి, మారేడుపల్లి ఉప సర్పంచ్ చీమల శ్రీనివాస్ స్థానిక ఉప సర్పంచ్ తనుగుల విజయ్, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షయ సంఘం సారథిగా అనుముల సుకన్య



**చెన్నారావుపేట జూన్ 17 ప్రజావాణి** చెన్నారావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన అక్షయ మహిళా వ్యవసాయ పరపతి పరస్పర సహాయ సహకార సంఘం వార్షిక సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షురాలిగా ఖాదర్‌పేట గ్రామానికి చెందిన అనుముల సుకన్య, ఎఫ్ఈవో కార్యదర్శిగా బాధవత్ చిన్ని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్, మోగిలి వెంకట్‌రెడ్డి, కేతిడి వీరారెడ్డి, సర్పంచ్ గూడ సంధ్య మహేందర్, బండి హరీష్, పెంతల స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట హైస్కూల్‌లో ఉచిత పుస్తకాల పంపిణీ



**చెన్నారావుపేట జూన్ 17 ప్రజావాణి** మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు, ఎంఈఓ మానుపాటి పాపమ్మ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతిరోజూ పాఠశాలకు హాజరై క్రమశిక్షణతో చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషోర్,రవి, ఉమాదేవి, రజిని, అనుపమ, శ్రీనివాస్ రెడ్డి, కౌశీర్, మంజుల, ఆఫీస్ సిబ్బంది రాజశేఖర్, సునీల్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను పరిశీలించిన చల్లా ధర్మారెడ్డి.పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి.





**ప్రజావాణి పరకాల** మండలంలోని దామెర, రామకృష్ణాపురం, ధర్మారం, పులిగిల్ల గ్రామాల్లో పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ కేంద్రాల్లో మహిళలకు కల్పిస్తున్న సౌకర్యాలు, శిక్షణా విధానాలను పరిశీలించి నిర్వాహకులతో మాట్లాడారు. అనంతరం శిక్షణ పొందుతున్న మహిళలతో ముచ్చటించి, కేంద్రాల్లో అందుతున్న శిక్షణపై వారి అభిప్రాయాలు, అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడ ˇతాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలు గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో పరకాల నియోజకవర్గ మహిళలకే మొదటి ప్రాధాన్యత కల్పించడం కోసమే మా ప్రయత్నం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హోటల్లు రెస్టారెంట్లు తనిఖీ చేసిన మున్సిపల్ సిబ్బంది





**మన సమగ్ర ప్రజావాణి జూన్ 17 సంగారెడ్డి జిల్లా ప్రతినిది** ఆందోల్-- జోగిపేట్ పట్టణంలోని ఓ ధాబాలో పరిశుభ్రత మరియు పారిశుద్ధ్యానికి సంబంధించిన ఫిర్యాదు అందిన నేపథ్యంలో మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా ఆహార పదార్థాల తయారీ, నిల్వ, వడ్డింపు విధానాలు, పరిశుభ్రత ప్రమాణాలు మరియు సురక్షిత ఆహార నిర్వహణ పద్ధతులను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మరియు సిబ్బందికి పరిశుభ్రత పాటించడం, నాణ్యమైన ఆహారాన్ని వినియోగదారులకు అందించడం, పరిసరాలను శుభ్రంగా ఉంచడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి పురపాలక చట్టాల ప్రకారం 2500/- జరిమానా విధించి వసూలు చేయడం జరిగింది. అదేవిధంగా పట్టణంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లలో కూడా పరిశుభ్రత, ఆహార నాణ్యత మరియు పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించి, నిర్వాహకులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తిరుపతి మాట్లాడుతూ, పట్టణంలోని అన్ని హోటళ్లు, రెస్టారెంట్లు తప్పనిసరిగా పరిశుభ్రత ప్రమాణాలను పాటించాలని, వినియోగదారులకు నాణ్యమైన మరియు సురక్షితమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌చార్జ్ ప్రతిమ, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రారంభమైన మొహరం వేడుకలు



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 17** తెలంగాణ ప్రాంతంలో ముఖ్యమైన పండుగలో మొహరం వేడుకలు ఒకటి. హసేన్ హుస్సేన్ల వీరత్వానికి ప్రతీకగా ఈ మొహరం వేడుకలు జరుపుకోవడం ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తోంది. ఈ వేడుకలను కుల మతాలకతీతంగా జరుపుకుంటారు. ఈ వేడుకలు మొహరం నెల మొదట వ తేదీ అనగా బుధవారం నుండి ప్రారంభమై మొహరం నెల 10 తేదీ వరకు పీరీల పండుగలను ఘనంగా నిర్వహించుకుంటారు. ఇందులో భాగంగా మొదటి రోజు ఆయా ఆశుర్ ఖానా పీరీలను కూర్చుండబెట్టే స్థలంలో డప్పు చప్పుళ్ళ మధ్య కూర్చోబెట్టడం ఆనవాయితీ. 5వ రోజు పీరీల వద్ద గుండం తీసి రోజు అందులో కట్టెలు వేసి గుండం మంట పెట్టి చుట్టూ తెలంగాణ యాసలో పాటలు పాడుతారు. సాయంత్రం అయితే యువకులు మసీదుల వద్దకు చేరి పాటలు పాడుతూ గుండంను ఆడతారు. ఎనిమిదవ రోజు చిన్న సర్గతి సందర్భంగా పీరీలను లేపి గ్రామంలో ఊరేగించి మళ్లీ యధావిధిగా ఆయా ఆశుర్ఖానాలోనే ప్రతిష్టింప చేస్తారు. తొమ్మిదవ రోజు గ్రామంలో బెల్లం పానకం చేసి ఆయా పానకాన్ని కొత్త మట్టికి లో పోసి డప్పు చప్పులతో మసీదు వద్ద కు తీసుకువచ్చి పీర్లకు సమర్పిస్తారు. అనంతరం పదవరోజు పెద్ద సర్గతి సందర్భంగా భారీ ఎత్తున పీరీలను లేపి గ్రామంలో ఊరేగిస్తారు. భక్తులు భార్య తన వచ్చి పీరీలకు దటీలు,కుడుకలు సమర్పిస్తారు. పీరీల వద్ద మొక్కులు చెల్లించుకుంటారు. అనంతరం ఆయా పీరీలను చెరువుల వద్దకు తీసుకువెళ్లి శాంతింప చేస్తారు. కుల మతాలకతీతంగా ఈ మొహరం వేడుకలు గ్రామాల్లో జరుపుకుంటారు.

# అర్చకులు కు అధికారుల వాదనల మధ్య సేవా టికెట్ల వ్యవహారం






**మన ప్రజావాణి చౌడేపల్లి, జూన్ 17** అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండల కేంద్రంలోని శ్రీ అభీష్టత మృతుంజేశ్వర స్వామి ఆలయంలో సేవా టికెట్ల విక్రయాల అంశంపై నెలకొన్న వివాదంపై దేవాదాయ శాఖ అధికారులు బుధవారం విచారణ నిర్వహించారు. అన్నమయ్య జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో జరిగిన విచారణలో అర్చకులు, అధికారులు తమ వాదనలు వినిపించారు. దేవాదాయ శాఖ ఆధీనంలోని ఆలయాల్లో సేవా టికెట్ల విక్రయ విధానాన్ని అమలు చేయాలని కమిషనర్ కార్యాలయం ఏడాది క్రితమే ఆదేశాలు జారీ చేసినట్లు అసిస్టెంట్ కమిషనర్ తెలిపారు. అయితే ఈ వ్యవహారంపై అర్చకులు హైకోర్టును ఆశ్రయించడంతో, కోర్టు ఆదేశాల మేరకు వాస్తవ పరిస్థితులపై నివేదిక సమర్పించేందుకు విచారణ చేపట్టినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు భక్తులు సేవల కోసం చెల్లించిన నగదు అర్చకుల ఖాతాల్లో జమ అవుతుండగా, ఇకపై శాఖ జారీ చేసే సేవా టికెట్ల ద్వారా వచ్చిన ఆదాయాన్ని దేవాదాయ శాఖ ఖాతాలో జమ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఆ నిధులను శాఖ నిబంధనల మేరకు అర్చకులకు వేతనాల రూపంలో చెల్లించే విధానాన్ని అమలు చేస్తామని చెప్పారు. అయితే ఆలయ భూ సమస్యను ముందుగా పరిష్కరించాలని, ఆ సమస్య తేలే వరకు సేవా టికెట్ల విధానాన్ని అమలు చేయవద్దని అర్చకులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీనిపై వినతిపత్రం సమర్పించాలని అధికారులు సూచించారు. విచారణ అనంతరం పట్టణ పరిధిలోని దేవాదాయ శాఖకు చెందిన ఆక్రమిత భూములను అసిస్టెంట్ కమిషనర్ పరిశీలించారు. గోసలకురపల్లిలో నిర్మాణంలో ఉన్న శివాలయానికి అవసరమైన శాఖాపరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు శశికుమార్, గ్రూప్ టెంపుల్స్ ఈవో రమణ, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# పుల్కల్ మండలంలో జోరుగా కొనసాగుతున్న అక్రమ కలప వ్యాపారం

- మామూళ్ల మత్తులో ఫారెస్ట్ అధికారులు
- మరి పర్యావరణాన్ని కాపాడేది ఎవరు
- ఒకవైపు చెట్లను పెంచడం మరోవైపు వాటిని నరకడం ఇది ఎంతవరకు సమంజసం









**సమగ్ర ప్రజావాణి జూన్ 17.** పుల్కల్ మండల పరిధిలోని ఆ గ్రామాలలో అక్రమ కలప వ్యాపారం జోరుగా కొనసాగుతుంది ఇట్టి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వెదజల్లుతుంది ఇట్టి వ్యాపారాన్ని అడ్డుకట్టే వేసే అధికారులు ధరలతో కుమ్మక్కై మామూళ్లకు తలోగ్గి మరి అధికారులు దగ్గరుండి ఇట్టి వ్యాపారాన్ని కొనసాగించడం ఎంతవరకు సమంజసం అని ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణాన్ని పెంపెంచేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ అట్టి పర్యావరణాన్ని కొందరు దళారులు కుమ్మక్కై పెద్ద పెద్ద వృక్షాలను సైతం ఏ లాంటి అనుమతులు లేకుండా అక్రమంగా పట్టభగలు పలు రకాల యంత్రాలతో అట్టి వృక్షాలను కోయడమే కాకుండా కోసిన వృక్షాలను రాత్రి వేళల్లో ఎవరికి తెలియకుండా ఇతర మండలాలకు సరఫరా చేయడం ఎంతవరకు సమంజసం అని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా ఇట్టి అక్రమ కలప రవాణాను అడ్డుకునే నాధుడే కరువయ్యాడని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అట్టి అక్రమ కలప రవాణా పై దృష్టి సారించి అక్రమ కలపాను అరికట్టి పర్యావరణాన్ని కాపాడాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు అప్పటికి అధికారులు స్పందించకపోతే పలు గ్రామాల ప్రజలమంతా ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని వారు అన్నారు

# ఎన్నికల హామీ నెరవేర్చిన వార్డు సభ్యులు సంబు తిరుపతి

- రేగులపల్లి 10వ వార్డుకి 30 వేల రూపాయలు గల సౌండ్ బాక్సుల పంపిణీ



**బెజ్జంకి,జూన్ 17(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని రేగులపల్లి గ్రామపంచాయతీ 10వ వార్డు సభ్యుడు సంబు తిరుపతి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చారు. గెలుపొందిన అనంతరం మాట తప్పకుండా మల్లం చెరువు,వడ్డెర కాలనీ ప్రజల అవసరాల కోసం సుమారు రూ. 1.30 లక్షల వ్యయంతో సౌండ్ బాక్సులను కొనుగోలు చేసి అందజేశారు. రేగులపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు జీల లింగం, ఉపసర్పంచ్ గైని త్రిశూల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 10వ వార్డు ప్రజలకు సౌండ్ బాక్సులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానికులు వార్డు సభ్యుడు సంబు తిరుపతిని అభినందిస్తూ, ఎన్నికల హామీలను అమలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువ నాయకులు, 10వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# వాసవి వస్త్రలయ షాపింగ్ మాల్ కు స్టే ఆర్డర్ సాకు

- మెటీరియల్ షిఫ్టింగ్‌కు 15 రోజుల గడువు..
- మళ్ళీ 3నెలల గడువుతో నెట్టుకస్తున్న వైనం.
- గడువుకే పరిమితమా... చర్యలకు సిద్ధమా..?


సీజ్ చేసిన యధావిధిగా నడుస్తున్న షాపింగ్ మాల్


షాపింగ్ మాల్ సీజ్ చేసిన అధికారులు

**సిరిసిల్ల /ప్రజావాణి** రెసిడెన్షియల్ పర్మిషన్ తీసుకుని కమర్షియల్ వ్యాపారాలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలతో ఇటీవల అధికారులు సీజ్ చేశారు.సిరిసిల్ల పట్టణం లోని వాసవి వస్త్రలయ షాపింగ్ మాల్ వ్యవహారం ఇప్పుడు మరోసారి చర్చనీయాంశంగా మారింది. భారీ హడావుడి మధ్య సీజ్ చర్యలు చేపట్టిన అధికారులు, మాల్‌లోని మెటీరియల్ షిఫ్టింగ్ కోసం 15 రోజుల గడువు ఇచ్చినప్పటికీ, ఆ గడువు ముగిసినా ఇప్పటివరకు ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.స్టే ఆర్డర్ పేరుతో మాల్ మళ్లీ యథావిధిగా కార్యకలాపాలు కొనసాగిస్తుండటంపై స్థానికులు, వ్యాపార వర్గాలు అధికారుల పనితీరును ప్రశ్నిస్తున్నాయి.మళ్ళీ 3 నెలల గడువు పేరుతో నెట్టుకస్తూ వ్యాపార వేత్తకు అధికారుల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు వినబడుతున్నాయి.ఒకవైపు నిబంధనల ఉల్లంఘన జరిగిందని పేర్కొంటూ సీజ్ చేసిన అధికారులు, మరోవైపు అదే వ్యాపార కార్యకలాపాలు తిరిగి కొనసాగుతున్నా మౌనం పాటించడం వెనుక కారణాలేమిటన్న చర్చ జరుగుతోంది.ప్రత్యేకంగా రెసిడెన్షియల్ అనుమతులతో నిర్మించిన భవనంలో కమర్షియల్ కార్యకలాపాలు నిర్వహించడం పట్టణ ప్రణాళిక నిబంధనలకు విరుద్ధమైతే, సంబంధిత శాఖలు స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. తాత్కాలిక స్టే ఆర్డర్‌ను కారణంగా చూపుతూ వ్యవహారాన్ని కాలయాపన చేస్తున్నారా..? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.మాల్‌ను సీజ్ చేసిన సమయంలో అధికారులు కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించినప్పటికీ, ప్రస్తుతం పరిస్థితి మామూలు స్థితికి చేరుకోవడం అధికార యంత్రాంగం విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. మెటీరియల్ షిఫ్టింగ్ కోసం ఇచ్చిన 15 రోజుల గడువు కేవలం నామమాత్రంగానే మిగిలిపోయిందా..? నిబంధనలు ఉల్లంఘించిన వారిపై నిజంగా చర్యలు తీసుకుంటారా..లేక విమర్శల మధ్యే ఈ వ్యవహారం ముగుస్తుందా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

**మళ్ళీ 3నెలలు గడువు పెంచాం**

వాసవి వస్త్రాలయ షాపింగ్ మాల్ ను సిజ్ చేసి మెటీరియల్ షిఫ్టింగ్ కొరకు 15 గడువు ఇచ్చినమాట వాస్తవమే.. మళ్ళీ స్టే ఆర్డర్ కోసం మాల్ యాజమాన్యం గడువు కోరగా మళ్ళీ 3 నెలల వ్యవది గడువు ఇచ్చామన్నారు.గడువు ముగియగానే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

**మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి, సిరిసిల్ల**

# జల్లి తండాలో నూతన వీధి దీపాలు ఏర్పాటు



**చెన్నారావుపేట జూన్ 17 ప్రజావాణి** మండల పరిధిలోని జల్లి గ్రామపంచాయతీ 7వ వార్డు కొర్ర సువాలి వాడలో నూతన వీధి దీపాలను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ యాట సుధాకర్ తెలిపారు. తండా ప్రజలు రాత్రి వేళల్లో చీకటి కారణంగా పడుతున్న ఇబ్బందులను గమనించి, నూతన విద్యుత్ స్తంభాలకు గ్రామపంచాయతీ సిబ్బందితో వీధి లైట్లను అమర్చారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు కొర్ర మోహన్, గ్రామ పంచాయతీ సిబ్బంది దొంతరబోయిన రాజు, కాలపాక కృష్ణ, యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ విత్తన విక్రేతలపై చర్యలు తీసుకోవాలి.. ఎంసీపీఐ(యు)



**చెన్నారావుపేట, జూన్ 17 ప్రజావాణి** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో రైతులు నకిలీ, కల్తీ విత్తనాలు కొని మోసపోవద్దని ఎంసీపీఐ(యు) మండల కార్యదర్శి జన్ను రమేష్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మార్కెట్‌లో నకిలీ విత్తనాలు, పురుగుమందుల విక్రయాలు పెరిగే ప్రమాదం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండి, చూసి కొనుగోలు చేయాలన్నారు. కల్తీ విత్తనాలు అమ్ముతూ రైతులను అప్పులపాలు చేస్తున్న ఫర్టిలైజర్ షాపులపై అధికార యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని డిమాండ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘించే దుకాణాల లైసెన్సులను వెంటనే రద్దు చేయాలన్నారు. కొన్ని షాపుల్లో విత్తనాలను ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ రేట్లకు అమ్ముతున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రమేష్ అధికారులను కోరారు.

# నిర్దేశిత సమయంలో టిజి ఐపాస్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** జిల్లాలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించేందుకు టిజి-ఐపాస్ క్రింద వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధికారులతో టిజి-ఐ-పాస్ కమిటీ సమావేశం నిర్వహించి పరిశ్రమల స్థాపన, టిజి ఐపాస్ అనుమతులు,టి - ప్రైడ్ పై పథకం అమలుపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో టీజి ఐపాస్ విధానం అమలవుతున్న తీరును ఆరా తీశారు.జిల్లాలో పరిశ్రమల అనుమతుల దరఖాస్తులను సకాలంలో జారీ చేయాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు సంబంధించి వివిధ శాఖల అనుమతులకు వేచియున్న ప్రతిపాదనల సమస్యలపై సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న ప్రతిపాదనలు సైతం తక్షణమే సమీక్షించి నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో టీ - ప్రైడ్ పథకం క్రింద నూతనంగా ఏర్పాటు చేసిన 12 ఎస్సీ, 13ఎస్టీ యూనిట్లకు ఒక కోటి 35 లక్షల 31 వేల 146 రూపాయల పెట్టుబడి సబ్సిడీని మంజూరు చేయడం జరిగిందన్నారు. పావలా వడ్డీ క్రింద ఒక ఎస్టీ యూనిట్ కు 46 వేల 374 రూపాయల సబ్సిడీ అందించామన్నారు. పరిశ్రమల శాఖ సంక్షేమ శాఖల సమన్వయంతో పథకాలు అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జి.ఎం. పరిశ్రమల శాఖ ప్రవీణ్ కుమార్ , లీడ్ బ్యాంకు మేనేజర్ రవి ప్రసాద్, ఆర్టీవో శ్రీనివాస రావు, ఇడి ఎస్సి కార్పొరేషన్ ముజాహిద్, డిడి గిరిజన శాఖ విజయలక్ష్మి, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాస చారి, జిల్లా ఉపాధికల్పన అధికారిణి మాధవి, పరిశ్రమల శాఖ ఏడి నకుల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య నగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులు పర్యవేక్షించిన


- మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కొత్త కిషోర్ గౌడ్
- నాణ్యతలో రాజీ పడకుండా త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశం



**మేడిపల్లి జూన్ 17( మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని అయోధ్య నగర్ కాలనీలో నూతన సీసీ రోడ్డు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ స్థానిక నేతలతో కలిసి సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు. నాణ్యతలో రాజీ పడకుండా త్వరగా రోడ్డు పనులు పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్కు ఆదేశించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని కొత్త కిషోర్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పడతం లోకేష్, అయోధ్య నగర్ కాలనీ అధ్యక్షుడు జేనిగ ఆంజనేయులు,ఉపాధ్యక్షులు సిహెచ్ మురళీధర్, ప్రధాన కార్యదర్శి యానంల మారుతి,సెక్రటరీ వి పూర్ణచంద్రరావు,కోశాధికారి ఎరుకల సురేష్,కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవనం విషయంలో బెదిరింపులు ఎదురవుతున్నాయి: బొంకూరి కైలాసం





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 17:** తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి పట్టణానికి చెందిన బొంకూరి కైలాసం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌లో ఉద్యోగిగా పనిచేస్తున్న ఈర్ల సురేందర్ తనను గతంలో దాడికి గురిచేశారని ఆరోపించారు. 2018 జూన్ 5న జరిగిన ఘటనపై ఫిర్యాదు చేయగా, సంబంధిత పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయినప్పటికీ ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు.అలాగే, పెద్దపల్లి పట్టణంలోని 24, 25 వార్డుల ఎస్సీ ప్రజల కోసం అంబేద్కర్ భవనం నిర్మాణానికి రూ.19.50 లక్షలు మంజూరైన నేపథ్యంలో, ఆ భవనం నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ అంగన్‌వాడీ కేంద్రం నిర్మించాలని ఈర్ల సురేందర్ కొందరిని ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. ఈ క్రమంలో తనపై దాడి చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.ఈ విషయమై 2026 మే 6న రామగుండం పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్నప్పటికీ ఈర్ల సురేందర్ తమకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆరోపించారు.తనకు మరియు తన కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించడంతో పాటు, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బొంకూరి కైలాసం జిల్లా కలెక్టర్‌ను కోరారు

# మందకృష్ణ మాదిగ ను మర్యాదపూర్వకంగా కలిసిన గజ్జి శంకర్



**ప్రజావాణి శాయంపేట** మందకృష్ణ మాదిగ వ్యవస్థాపక అధ్యక్షులును హన్మకొండ లో ఆయన ఇంటి వద్దకు వెళ్ళి మర్యాదపూర్వకంగా కలిసిన తల్లి దివ్యాంగుల వ్యవస్థాపక అధ్యక్షులు గజ్జి శంకర్ కొన్ని సమస్యలను మందకృష్ణతో మాట్లాడారు దివ్యాంగుల పెన్షన్ హౌసెస్ గురించి దివ్యాంగులకు ఉండే హాస్టల్ బ్యాక్లాగ్ పోస్టుల గురించి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు మందకృష్ణ మాట్లాడుతూ నా నుండి సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని ఈ పనులకు సంబంధిత అధికారులతో మాట్లాడి పథకాలు అమలు అయ్యేలా చేస్తానని దివ్యాంగులకు తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు ఆయనకు అనంతరం శంకర్ శుభాకాంక్షలు తెలియజేశారు

# రెండేళ్ల కూటమి పాలనలో జీడి రైతులకు మేలు చేసింది ఏమీ లేదు..

- జీడిపంటకు గిట్టుబాటు ధరలు ఇస్తామని హామీను అమలు చేయలేదు.
- జీడి రైతుల సంఘము రాష్ట్ర నేత తెప్పల అజయ్ కుమార్
- సిపిఎం నేతలు గోవింద రావు లు



**పలాస ప్రజావాణి ప్రతినిధి** ఉద్దాన ప్రాంత ప్రజల జీవనాధార మైన జీడీ పంటకు మద్దతు ధర ఇస్తామని.. హామీ ఇచ్చి రెండేళ్లు పూర్తి అయిన అమలు చేయలేదని సిపిఎం నేతలు గోవింద రావు అలాగే తెప్పల అజయ్ కుమార్ లు ఆరోపించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి జీడి రైతులకు ఇచ్చిన హామీని ఎప్పుడు అమలు చేస్తారు అని సిపిఎం నాయకులు ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం జీడీకి గిట్టుబాటు ధర ప్రకటించకపోవడంతో జీడి రైతాంగం తీవ్రమైన దోపిడికి గురవుతుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి. గోవిందరావు, కార్యదర్శివర్గ సభ్యులు కోనారి.మోహన రావు, జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల. అజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. పలాస మండలం మాకన్నపల్లి ప్రాంతంలో జీడి రైతులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీడికి గిట్టుబాటు ధర ఇస్తామని ,జీడి బోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఎన్నికల వాగ్దానం ఎందుకు అమలు జరపలేదని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు .అచ్చెన్నయుడు ను ప్రశ్నించారు .జీడి రైతాంగానికి గిట్టుబాటు ధర లేకపోవడంతో జీడి రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీడి కొనుగోలు లో దళారీ వ్యవస్థను అరికట్టాలన్నారు జీడిపప్పు ధర ఆకాశాన్ని అంటుతుంటే జీడిపిక్కధర పాతాళంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జీ డికి గిట్టుబాటు ధర ఇవ్వడం వలన విస్తారంగా జీడిపంట లు పండి జీడి ఆధార పరిశ్రమలు వస్తయి తద్వారా వేలాది మందికి ఉపాధి దొరుకుతుందని వలసల నివారించబ డ తాయని ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీడిపిక్కల 80 కేజీలు బస్తా కు 16 వేల రూపాయలు ప్రకటించి ప్రభుత్వమే రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బత్తిన.ప్రసాద్,తెప్పల.రాజు,తెప్పల. అప్పలస్వామి, గేదెల.నీలకంఠం,మేడిస అప్పలస్వామి,జుత్తుపార్వతి, బత్తిన, సుశీల,ఎన్ గణపతి యమ్.జీవనరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 17**ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు,నాణ్యమైన విద్య ప్రభుత్వం కల్పిస్తోందని పెంచికలపేట సర్పంచ్ పల్లె మాధవి నారాయణ అన్నారు.బుధవారం రోజు పెంచికలపేట గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సింహపురం కాలని ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు. యూనిఫారాలు,మధ్యాహ్న భోజనం వంటివి అందించడం జరుగుతుందని పేర్కోన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు.ప్రతిఒక్కరు తమీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చొప్పరి శేఖర్, వార్డుమెంబర్ పొలవేనీ రాజు, గ్రామ కార్యదర్శి సూది రెడ్డి ప్రవళిక,పెంచికలేపేట్ ప్రాథమికొన్నత పాఠశాల ఉపాధ్యాయులు,శంషుద్దీన్, గౌస్ ఉద్దీన్,సంపత్కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి,అంగన్వాడి ఉపాధ్యాయులు కాసలన్, ఈశ్వరి,విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాలోన్నారు.

## రోడ్ల నిర్మాణానికి 60 లక్షల రూపాయలు మంజూరు



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి జూన్ 17** కమాన్ పూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద రోడ్ల నిర్మాణానికి 60 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ సయీద్ అన్వర్ తెలిపారు.రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి గాను ఉపాధి హామీ పథకంలో ఈ నిధులు మంజూరయ్యాయి.గొల్లపల్లి ఐదు లక్షల,గుండారం 5 లక్షల రూపాయలు,కమాన్ పూర్ వేర్వేరుగా ఐదు లక్షల చొప్పున 20 లక్షల రూపాయలు మంజూరయ్యాయి.నాగారం 5,00000 లింగాల 5 లక్షలు, వీరపల్లి 5 లక్షల రూపాయలు, రొంపి కుంట ఐదు లక్షల రూపాయలు,సిద్ధి పల్లె ఐదు లక్షల రూపాయలు మంజూరయ్యాయి.కాగా ఆయా గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి మంజూరు చేశారు.నిధులు విడుదలకు కృషి చేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెద్దపల్లి జిల్లాలో యూరియా నిల్వలు పుష్కలం

- రైతులకు ఎలాంటి కొరత లేకుండా ఎరువుల సరఫరా
- రెండు మూడు రోజుల్లో యూరియా బుకింగ్ యాప్ ప్రారంభం
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 17:**ప్రస్తుత వానాకాలం-2026 సీజన్‌కు సంబంధించి పెద్దపల్లి జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రస్తుతం 18,750 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, అంటే 4,12,511 యూరియా బస్తాలు రైతులకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి వారం రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్)తో పాటు ఇతర కంపెనీల నుంచి యూరియా నిల్వలు జిల్లాకు చేరుతున్నాయని తెలిపారు.వానాకాలం సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎరువుల సరఫరాపై వ్యవసాయ శాఖ పకడ్బందీ ప్రణాళికతో పనిచేస్తోందని కలెక్టర్ వెల్లడించారు. ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో పంటల విత్తనాలు ఆలస్యమవుతున్న నేపథ్యంలో యూరియా బుకింగ్ యాప్‌ను తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలిపారు.అయితే మరో రెండు నుంచి మూడు రోజుల్లో యూరియా బుకింగ్ యాప్‌ను తిరిగి ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నందున రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 17 (ప్రజావాణి)**లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (17.06.2026) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది.కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితి రోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడు తున్నాయి.ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన,నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది.అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని,ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది.కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## ఘనంగా ఉప్పల్ బిల్డర్స్ సర్వసభ్య సమావేశం

- నిర్మాణరంగం ఎదుర్కొంటున్న పది సమస్యలపై చర్చ







**మేడిపల్లి జూన్ 17( మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్,మేడిపల్లిలోని తులిప్స్ గ్రాండ్ హోటల్‌లో ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ అధ్యక్షతన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో బిల్డర్స్ పాల్గొన్నారు.సమావేశానికి తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు సి.ప్రభాకర్ రావు,ముఖ్య సలహాదారులుగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షుడు జేపీ విద్యాసాగర్ ముఖ్య అతిథులుగా హాజరైన నిర్మాణ రంగానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.ముఖ్యంగా సెంట్రింగ్,మేస్త్రి కార్మికుల సమ్మె ప్రభావం,టీజీఎస్పీడీసీఎల్ శాఖ నుంచి బిల్డర్లకు ఎదురవుతున్న వివిధ ఇబ్బందులు,అలాగే ఇటీవల ప్రభుత్వం పట్టా భూములు, రిజిస్టర్డ్ ప్లాట్లను నిషేధిత జాబితాలో చేర్చిన అంశాలపై సభ్యులు తమ అభిప్రాయాలు,సూచనలు వెల్లడించారు.ఈ సందర్భంగా బిల్డర్స్ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎస్ కరుణాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సామ సతీష్ రెడ్డి, అడ్వైజర్ రమేష్,కోశాధికారి మురళి,ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, రాజేష్ రెడ్డి,రమేష్ బాబు, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి,అసోసియేషన్ సభ్యులు,బిల్డర్స్ తదితరులు పాల్గొన్నారు.

## శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,జూన్17:**వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌బి సోనీ నగర్‌లో నూతనంగా స్థాపించబడిన శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి స్కూల్ చైర్మన్ బిట్ల శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి,వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ తో పాటు పరిగి శాసనసభ్యులు,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్(ఎస్ఐఆర్)డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు స్కూల్‌ను అధికారికంగా ప్రారంభించి,సంస్థ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యారంగంలో శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ మంచి గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ గడ్డం.అనన్య,వైస్ చైర్మన్,సుధాకర్ రెడ్డి మరియు పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించండి...

- ప్రైవేటు ఫీజుల భారం నుంచి విముక్తి పొందండి.
- సర్కారు పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి వసతులు.
- టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 17** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు పునఃప్రారంభ మైన నేపథ్యంలో జిల్లాలో , మండలాలలో , గ్రామలలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామానికి చెందిన టి యు డబ్ల్యూ జే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు పాఠశాలల ఫీజుల భారం నుంచి బయటపడి ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధన , డిజిటల్ తరగతులు , ఉచిత పాఠ్య పుస్తకాలు , యూనిఫాంలు , మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అర్హత కలిగిన ఉపాధ్యాయుల ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన జరుగుతోందని పేర్కొన్నారు. గ్రామలలోని ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం ఉత్తమ నిర్ణయమని గుండు ముత్తయ్య గౌడ్ అన్నారు. జిల్లా మండల గ్రామ ప్రజలందరూ ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి విద్యాభివృద్ధికి సహకరించాలని ముత్తయ్య గౌడ్ కోరారు.

## విరాపూర్‌లో ప్రభుత్వ బడికి పెరుగుతున్న ఆదరణ

- గ్రామ పంచాయతీ తీసుకున్న నిర్ణయంతో పెరిగిన అడ్మిషన్లు



**బెజ్జంకి, జూన్ 17(ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని విరాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం తీసుకున్న నిర్ణయంతో ప్రభుత్వ పాఠశాలకు మంచి స్పందన లభిస్తోంది. అంగన్వాడీ నుంచి 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదివే విద్యార్థులను ప్రభుత్వ బడిలో చేర్పించేందుకు గ్రామస్తులు ముందుకు వస్తున్నారు.యువ సర్పంచ్ చిలుముల సతీష్ నాయకత్వంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు లక్ష్యంగా ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలు తమ చిన్నారులను ప్రభుత్వ బడిలో చేర్పిస్తూ ప్రభుత్వ విద్యపై విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడం కోసం గ్రామ పంచాయతీ కృషి చేస్తోందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వ బడిలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు చేరే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పరకాల మహిళల ఉపాధి కోసం నిరంతర కృషి..

- కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో స్థానిక మహిళలకే తొలి ప్రాధాన్యత
- చల్లా ధర్మారెడ్డి.., పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి..




**పరకాల,జూన్ 17(ప్రజా వాణి ):**పట్టణంలో పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి బుధవారం సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న మహిళలతో ముచ్చటించి, వారికి అందుతున్న శిక్షణ, సౌకర్యాలు, ఉపాధి అవకాశాలపై అడిగి తెలుసుకున్నారు. శిక్షణా కేంద్రంలో అమలవుతున్న కార్యక్రమాలను పరిశీలించిన వారు, మహిళలకు మరింత నాణ్యమైన శిక్షణ అందించే దిశగా నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మహిళల సాధికారతకు ఉపాధి, ఆర్థిక స్వావలంబన ఎంతో ముఖ్యమని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంత మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పోచంపల్లి ఫౌండేషన్ కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా మహిళలు కుటుంబానికి అండగా నిలవడంతో పాటు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగగలుగుతారని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. ఆ పరిశ్రమలో పరకాల నియోజకవర్గ మహిళలకు తొలి ప్రాధాన్యత దక్కేలా కృషి చేస్తున్నామని, అందుకోసమే ముందస్తుగా మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.రానున్న రోజుల్లో మరిన్ని శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రతి గ్రామంలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి రంగంలో రాణించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, మహిళలు, పోచంపల్లి ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ





**రాయికల్; జూన్ 17 (ప్రజావాణి):** రాయికల్ మండలం ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన విద్యార్థులకు ఉపయోగపడేందుకు 100 స్టీల్ ప్లేట్స్‌ను పల్లపు బక్కయ్య, అల్లె నర్సయ్య అను దాతలు పాఠశాలకు మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం సర్పంచ్ నల్లాల స్వామి, ఎంఈవో రాఘవులు చేతుల మీదుగా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమనాతి లక్ష్మణ్,ఉపాధ్యాయులు పాల్గొని దాతల సేవను కొనియాడారు.

## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 17** గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలనిసిఐటియు జిల్లా నాయకుడు షేక్ యాకోబు డిమాండ్ చేశారు గరిడేపల్లి మండల కేంద్రంలో ఎంపీ ఓ ఇబ్రహీం కి పెండింగ్ వేతనాల విషయంపై ధర్నా చేసి వినతిపత్రం ఇవ్వడం జరిగినది 14 గ్రామపంచాయతీలో గాను మూడు నెలలు నాలుగు నెలలు రెండు నెలలు ఈ విధంగా పెండింగ్ లో ఉన్నాయని సెప్టెంబర్ అక్టోబర్ నెలలో సంబంధించిన వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం ఎన్నికల ముందు జిపి కార్మికులకు ప్రతినెల వేతనాలు తమ అకౌంట్లో వేస్తామని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలైనా అమలు కాలేదని అన్నారు మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని అర్హులైన వారందరినీ బిల్ కలెక్టర్ గా నియమించాలని పంచాయతీ సెక్రెటరీగా ప్రమోట్ చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కార్మికుడు చనిపోతే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ఈ విధానం కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్ లచ్చయ్య పొట్టి వెంకన్న అమరవరపు శ్రవణ్ కుమార్ వొట్టికూటి వెంకటేశ్వర్లు, పోలె అంజిబాబు, k నాగరాజు, ం ప్రసాద్, ఎ నాగరాజు, ె వెంకటేశ్వర్లు ఎ వినోద్ తదితరులు పాల్గొన్నారు




Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# ఇది ఎవరి అడ్డ కాదు హుజురాబాద్ నియోజకవర్గం ప్రజల అడ్డా

- హుజురాబాద్ ను అడ్డగా మార్చిన రాజకీయ పార్టీలు ఇన్చార్జి నా అడ్డా అంటాడు ఎమ్మెల్యే నాఅడ్డ అంటాడు
- హుజురాబాద్ నియోజకవర్గం ప్రజల అందరిది మీది కాదు అడ్డాల పేర్లు మార్చుకోండి
- టిడిపి ప్రభుత్వంలో ఇలాంటి ఉండేవి కాదు ఇప్పుడు ఉన్న పార్టీలు స్వార్థం వాళ్లే చూసుకుంటున్నారు
- గుండెల పై జెండా అందని నాయకుల అండ
- రాజకీయ పార్టీల జెండాలు మోసిన ప్రజలు
- కార్యకర్తలకు గుర్తింపు ఏది వయసు పెరిగి ఆదాయం తరిగి కార్యకర్తలు






**జమ్మికుంట జూన్ 17 (ప్రజావాణి ):**తెలంగాణలో రాజకీయ పార్టీల కార్యకర్తల పరిస్థితి ఉద్ధికి స్వర్గానికిఅందని బోలాయమానంలో ఉంది రాజకీయ పార్టీ అధినేతల తమన్యాసాలు 20 ఏదో ఒక పార్టీకి ఆకర్షితుడై కొనసాగుతున్న కార్యకర్తలు ఉండాలు మాయడానికి పరిమితమవుతున్నాను తెలుగుదేశం పార్టీ నుంచి తెలంగాణ రాష్ట్ర సమితి వరకు స్వర్గీయ ఎన్టీ రామారావు నెలకొల్పిన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి తెలుగుదేశం పార్టీ హయాంలో అనాసురులు 2 వచ్చిందిహంలో అనాదరులు కూడా నా నాయరులై అందలాలు ఎక్కారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ఏర్పడినప్పుడు ఉద్యుడు భావోద్వేగంలో గల్లి బీచర్లు కూడా టిడిపి హయాం నుం హయాం వరకు మూడున్నర దశాబ్దాల కాలం పార్టీలు మోసిన కార్యకర్తల పరిస్థితి మాత్రం వీరకట్టు నాగం బొల్లు అన్న చందం తయారైంది దశాబ్దాలుగా పార్టీల అందాలు మోసి టీ షర్ట్ లపై ముద్రించిన నాయకుల చిత్రపటాలను గుండెలపై ధరించి రొమ్ము విరుచుకు తిరిగిన కార్యకర్త వడ్డి విరిగినచందంగాతయారైందిపెన్షన్ ఇల్లు లేని కార్యకర్తలు ఎందరో 1980 నుంచి 2000 సంవత్సరం వరకు టిడిపి కాంగ్రెస్ కొనసాగిన కార్యకర్తలు కొందరికి వేటికీ పార్టీలో శ్రావసాగిన కార్యకర్తలం కొండరికి వేటిన సుధాష్ట్ర రన్ పక్క గృహం గాని సాధించుకోని నిస్సహాయ హాయ పరిస్థితిలో ఉన్నారుఎక్కడైనా లోపం జరిగిందాలేక తను తలరాత ఇలాగే ఉందా అనే సందిగ్ధంలో ఉన్నారు పార్టీ కోసం రాత్రింబపట్లు పనిచేసిన తమ ఆర్థిక పరిస్థితుల్లో గాని కుటుంబ పరిస్థితుల్లో గానివీడమంటే మెరుగు కనిపించడం లేదు. అలాగే 2000ఇచ్చి వారికే అందలంపై కూర్చోనిట్టే రాజకీయ సంస్కృతి బలపడుతోందివలస నాయకులకే అందలాలుప్రొజక్షన్ పార్టీలట్ 2336 వరకు కాంగ్రెడ్ సంవత్సరం నుంచి 2026 వరకు (టిఆర్ఎస్) రూమ్ ఇల్లు దక్కింద దీనావస్థలో ఉన్నారు (కాంగ్రెస్)అధికారంలో లేనప్పుడు భుజంపై వేయి తిరిగిన నమ్ముకున్న నాయకుడే అధికారం పీఠం ఎక్కిగాక ఈళ్ళతాడన దాఖలాలు లేవని వాపోతున్నారు తమకు జరిగిన అన్యాయం బయటికి చెప్పుకోలేక లోలోని కుమిలి పోతున్నారు అనుచరులకే పెద్దసీలఏ రాజకీయ పార్టీకి అయినా అసలైన కార్యకర్తలే లేకుండా పార్టీకి దీర్ఘకాలిక అస్తిత్వం ఉండదు. ఎన్నికలు ఉన్నా లేకపోలంగా మంత్రి ఎంపీ ఎమ్మెల్యే అచ్వీటీ ఎవరు వచ్చినా వచ్చినా రాకపో బ్యాండ్లు కడుతూ జనాన్ని సమీకరిస్తూ సభలను విజయవంతం చేయడంలో కార్యకలా నెలర్ దేవిది అధికారంలోని చేయండ లో కార్యకర్త లేక వెలకుంటేకి ది అధికార కర్తల కృషి పట్టుదలే పార్టీ సిద్ధాంతాలు విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి అర్థమయ్యే రీతిలో వివరించి రాజకీయ చైతన్యం నింపుతూ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో కార్యకర్తల పాత్ర అపారమైనదిఅలాంటి కార్యకర్తల శక్తి క్రమంగా తగ్గిపోతున్న సంకేతాలు కనిపించడం ఆందోళన కలిగించే విషయంగత కొన్నేళ్లుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒక విచిత్ర ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది నాయకుడిపై కార్యకర్తలు ప్రభావం తగ్గుతూ అనుదదుల ప్రాదిజ్ఞ్యం పెరుగుతోంది నాయకుడికి అరువరులు ఉండటం సహజమే కానీఅనువరులకే ప్రాదాన్యంనాయకులు పార్టీ మారితే వారితో పాటు అనుచరులూ పార్టీలు మా పదవులు టికెట్లు దక్కించుకుంటున్నారుసమయంలో పార్టీని కష్టకాలంలో అంటిపెట్టుకుని కాపాడిన అసలైన కార్యకర్తలు నిర్లక్ష్యానికి గురవుతున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధర్నాలు రాస్తారోకోలు ఉద్యమాల్లో పాల్గొన్న కార రాదులు ఇవి నిత్యకృత్యాలుగా మారాయి నెక్కడోని వైద్యంతో అధికారంలోకి చదువులు తీరుతాయి అన్న ఆశతో చెదుడు చూసిన కార్యకర్తలను అధికారానికి చేరువైన వేళ ఇతర పార్టీల రాయ కులకు టీవే నుంచి వచ్చిన నాయ ఇటీవల రాష్ట్రంలో జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో ఈ పెద్ద అన్ని పార్టీల్లో కనిపించింది నేతలు అనుసరిస్తుస్తు తీరు కార్య శర్తల్లో తీవ్ర నిరాశను మిగిలిస్తోంది అనుచరులకే ప్రాధార్థ్యం దర్శడంతో ఓవీచివల్ కార్యకర్తల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతోంటే వంచేయాలో తెలియక కొత్తవారి తో కయదలేద పార్టీపై ప్రేమను చంపుకోలేక కొందరుమౌనంగా దుగ్గిపోతున్నారుసురకొందరురాజకీయాలకుదూరమవుతున్నారు ఆర్థికంగా నష్టపోయి ఎప్పటికైనా పార్టీ గుర్తిస్తుండేమో అన్నరం పుడుగల్లంఆశతో ఎదుచూస్తున్న కార్యకర్తలు ఎందరో ఇప్పటికైనా ప్రధాన పార్టీల ముఖ్య నాయకులు స్త్రీత స్థాయిలో పని చేసిన కార్యకర్తల సేవలను గుర్తించాలి వారిని దూరం చేయకుండా గౌరవంతో ఆరుకోవాల్సిన అవసరం ఉంది అప్పుడే పార్టీపై నమ్మకంతో నిబద్ధతతో కార్యకర్తలు పని చేయగలుగుతారు కార్యకర్తలూ ఒక్క రూటకో అరువరులను అంటేలు పై కూర్చోనిట్టే దృశ్యాలు మనం ఎన్నో మాశాల పార్టీపై ప్రేమలను పదిలేయమని పార్టీని వీరమని చెప్పడం లేదు కానీ ఒక మాట మాత్రం గట్టిగా చెప్పాలంటే ఆర్థికంగా మీరు ఎదగాలి మీనదయా మయాన్ని డబ్బును పూర్తిగా రాజకీయాలకు వెచ్చింది వృథా చేయకుండా మీ బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలి. రాజకీయ నిబద్ధతతో పాటు వ్యక్తిగత స్థిరత్వం కూడా అంతే అవసరం

## ప్రజావాణి -- మల్లాపూర్ గ్రామంలో 11 కేవీ విద్యుత్ లైన్ ప్రమాదకర స్థితిపై గ్రామస్తుల ఆందోళన



ఖానాపూర్ నియోజకవర్గంలోని దస్తురాబాద్ మండల మల్లాపూర్ గ్రామంలో రోడ్డుకు సమీపంగా ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్ ప్రజలకు ప్రమాదకరంగా మారిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కనే చిన్నపిల్లలు ఆడుకునే ప్రదేశం, పశువులు సంచరించే ప్రాంతం కావడంతో ఎప్పటికప్పుడు ప్రమాద భయం నెలకొంది.గ్రామస్తుల కథనం ప్రకారం, గతంలో ఇదే ప్రాంతంలో విద్యుత్ స్తంభం మరియు విద్యుత్ లైన్‌కు సంబంధించిన ప్రమాద ఘటన జరిగినప్పటికీ, సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని తెలిపారు. అంతేకాకుండా, విద్యుత్ లైన్ సమీపంలో ఏర్పాటు చేసిన ఐరన్ ఫెన్సింగ్ (ఇనుప కంచె) కూడా ప్రమాదకరంగా మారిందని, విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యను పలుమార్లు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు తగిన చర్యలు చేపట్టలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రమాదాలకు కారణమయ్యే విధంగా ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్‌ను వెంటనే పరిశీలించి, అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు ప్రమాదకరంగా ఉన్న ఐరన్ ఫెన్సింగ్‌ను తొలగించాలని కోరుతున్నారు.చిన్నపిల్లలు, గ్రామస్తులు, ఆవులు, మేకలు మరియు ఇతర పశువులు సురక్షితంగా సంచరించేలా రక్షణ చర్యలు చేపట్టి, ప్రమాదాలు జరగకముందే స్పందించి ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించాలని మల్లాపూర్ గ్రామ ప్రజలు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామంలో విద్యుత్ ప్రమాదాలు నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## బీర్కూర్ ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన భాను ప్రకాష్‌తో పాటు వివిధ గ్రామపంచాయతీలలో పనిచేసిన కార్యదర్శులు ఇటీవల బదిలీపై ఇతర మండలాలకు వెళ్లిన సందర్భంగా వారికి ఘనంగా సన్మానం నిర్వహించారు



బీర్కూర్ ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ గా విధులు నిర్వహించి న భాను ప్రకాష్‌తో పాటు వివిధ గ్రామపంచాయతీలలో పనిచేసిన కార్యదర్శులు ఇటీవల బదిలీపై ఇతర మండలాలకు వెళ్లిన సందర్భంగా వారికి ఘనంగా సన్మానం నిర్వహించారు. బుధవారం బీర్కూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనిధి, ఎంపీవో మహిబూబ్, ఏపీవో అక్మల్, ఏఎంసీ వైస్ చైర్మన్ యామ రాములు, సర్పంచులు బోయిని శంకర్, ధర్మతేజ, అప్పారావు, దేవీసింగ్, బాన్సువాడ మనెవ్వ, మాజీ ఎంపీపీ రఘు, బస్వారాజ్ పటేల్, కనిగిరి కాశీరాం, రాచప్ప పటేల్ ఆయాగ్రామాల సెక్రెట్రీలతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన అధికారులను, కార్యదర్శులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. బీర్కూర్ మండల అభివృద్ధికి వారు అందించిన సేవలను కొనియాడుతూ, భవిష్యత్‌లో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. సన్మానితులు మాట్లాడుతూ బీర్కూర్ మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది అందించిన సహకారాన్ని ఎప్పటికీ మరువలేమని తెలిపారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కనగర్తి గ్రామంలో ఈ నెల 5 నుంచి బెల్ట్ షాపులు బంద్ చేస్తున్నట్టు గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మానం

- నామ్ కే వాస్తు నిషేధంఉట్టి ప్ర కటనలేనాబంద్'కు గట్టి చర్యలుండవ
- గ్రామ పాలకవర్గం ఏం చేస్తున్నట్టుబెల్ట్.విక్రయాల జోరుయథేచ్చగా మద్యం సరఫరా
- బెల్ట్ షాపుల నిర్వాహకులపైన కఠిన చర్యలుండేలా పాలకవర్గం తగు చర్యలు తీసుకోవాలి






**జమ్మికుంట జూన్ 17 ( ప్రజావాణి)**ఇల్లందకుంట మండల పరిధిలోని కనగర్తి గ్రామంలో ఈ నెల 5 నుంచి బెల్ట్ షాపులు బంద్ చేస్తున్నట్టు గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రకటించింది. దీంతో గ్రామంలో మద్యం ఏరులై పారకుండా అడ్డుకట్ట పడుతుందని మహిళలు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు గ్రామ బాగు కోసం గ్రామ పంచాయతీ పాలకవర్గం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమైంది. కానీ ఆచరణలో మాత్రం బంద్ ఉత్త మాటేనని తేలిపోయిందిబెల్ట్ షాపులలో యథేచ్ఛగా జోరుగా మద్యం విక్రయాలు కొనసాగుతుండటం గమనార్హం అయితే ఇవేవీ తమకు పట్టవన్నట్టుగానే కనగర్తి గ్రామ పంచాయతీ పాలకవర్గం ఉదాసీనంగా వ్యవహరించడంలో ఆంతర్యమేంటనే అనుమానాలూ బలంగా వ్యక్తమవుతున్నాయి పేరుకేనా బెల్ట్ షాపుల బంద్ అనే ప్రశ్నలుఉత్పన్నమవుతున్నాయిబెల్ట్ తీసేదెవరుగ్రామంలోని బెల్ట్ షాపులు బంద్ టైంలోనూ దర్జాగా కొనసాగుతున్నట్లు కొందరు చెబుతున్నారు ఊరి బాగు కోసం కట్టుబడిన గ్రామ పంచాయతీ పాలకవర్గంబెల్ట్ షాపుల నిర్వాహకులపైన తగు చర్యలకు ఎందుకు జంకుతున్నదో తెలియడం లేదని కనగర్తివాసులు పేర్కొంటున్నారు పకడ్బందీగా బంద్ అమలుకు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆ దిశగా చర్యలకు కట్టుబడి ఉందా లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి గ్రామంలో యథేచ్ఛగా జోరుగా గతానికి మించిన రీతిలో మద్యం ఏరులై పారుతున్నదని మందుబాబులు మద్యంలో తూగుతున్నారనే వాదనలూ ఉన్నాయి పేరుకు బెల్ట్ షాపుల బంద్ అని చెబుతూ తెరవెనక బెల్ట్ షాపుల విస్తరణకు ప్లాన్ చేశారాఅనే అనుమానాలూ వస్తున్నాయని కొందరు అంటున్నారుదొరికింది సమయం అన్నట్టుగాఈ సందర్భంలోనే బెల్ట్' షాపుల నిర్వాహకులు మద్యం బాటిళ్ల విక్రయాల సందర్భంగా రూ.50 అదనంగా వసూలు చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారని మందుబాబులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మునుపెన్నడు లేని రీతిలో ఇప్పుడే గ్రామంలో బెల్ట్ షాపులు కొనసాతున్నాయని పేరు చెప్పడానికి ఇష్టపడని కొందరు వెల్లడిస్తున్నారుబెల్ట్ షాపుల నిర్వాహకులపైన కఠిన చర్యలుండేలా పాలకవర్గం తగు చర్యలు తీసుకోవాలని తద్వారా మాత్రమే గ్రామంలో ప్రజల బాగు కోసం బెల్ట్ షాపులు మూతబడుతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు

# జూన్ 20న రెండవ జాతీయా లోక్ అదాలత్ పై సమీక్ష...

- హాజరైన పలు కోర్టు పోలిస్ ఢ ట్రాఫిక్ పోలీసులు.
- రాజీ కుదుర్చుకోవడానికి కృషి చేయాలి.
- పలు సూచనలు చేసిన జిల్లా కోర్టు కార్యదర్శి వి. మాధవి లత.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 17** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు , జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు సంస్థ కార్యదర్శి వి. మాధవి లత న్యాయ సేవ సంస్థ కార్యాలయంలో అన్ని కోర్టుల పోలీసులు , ట్రాఫిక్ పోలీసులతో జూన్ 20 శనివారం రోజున జరిగే రెండవ జాతీయ లోక్ అదాలత్ పై సమీక్ష సమావేశం నిర్వహించి , ప్రి సిట్టింగ్స్ ద్వారా కేసుల పరిష్కార పురోగతి అడిగి తెలుసుకొని , లోక్ అదాలత్ పై మారు మూల వారికి తెలియచేసేటట్లుగా ప్రచారం నోటీసులను అంద చేయాలని , రాజీ పడదగు కేసుల అధిక పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ లోక్ అదాలత్ ను కక్షి దారులు అందరు సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు.

# జిల్లా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...

- ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి.
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 17** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం రోజు భువనగిరి పట్టణ కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో ఆబా రిజిస్ట్రేషన్ చేసే విధానాన్ని స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులను తెలుసుకున్నారు. మన యాదాద్రి భువనగిరి జిల్లా మోడల్ జిల్లాగా ఎంపిక చేసినందుకు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ లో భాగముగా ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఎకౌంటులో నమోదు సంఖ్య పెంచమని ఆదేశించడం జరిగింది.ఆసుపత్రిలో శానిటేషన్ , బ్లడ్ బ్యాంకు , నవజాత శిశువు ప్రత్యేక సంరక్షణ లో అందిస్తున్న సేవల గురించి , బాలింత తల్లు లకు , పిల్లలకు అందు తున్న సేవలు , ల్యాబ్ లో అందిస్తున్న పరీక్షల వివరాలు , టీ హబ్ లో అందుతున్న సేవల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో పని చేయుచున్న ఉద్యోగుల మరియు ఇంకా ల్యాబ్ టెక్నీషియన్స్ భర్తీ చేయుటకు అవకాశాలు గురించి తెలుసుకున్నారు.ఆసుపత్రి అభివృద్ధి సంఘం సమావేశం నిర్వ హించుటకు తేదీని నిర్ణయించుమని ఆదేశాలు ఇవ్వడమైనది. ఆసుపత్రిలో డాక్టర్లు , సిబ్బంది సమయానికి వస్తున్నారా.. అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ప్రతి రోజు ఇన్ పేషెంట్ , ఔట్ పేషంట్ ఎంతమంది పేషంట్లు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి లో ఉన్న వార్డులను పరిశీలించారు. వార్డులో చికిత్స పొందుతున్న పేషెంట్లను వారికి అందు తున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల ఎన్ని డెలివరీలు జరుగు తున్నాయని అడిగి తెలుసుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ . కె. అరుణకుమారి , డాక్టర్ ఏ . జయలక్ష్మి సివిల్ సర్జన్ /ఆర్.ఎం.ఓ/సిఏఎస్/ ఆర్ఎంవో, డిఎంహెచ్ఓ , సహాయసంచాలకులు (ఏడిఎంఎన్) , నర్సింగ్ ఆఫీసర్స్ , వివిధ శాఖ అధికారులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు



**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 17 (ప్రజావాణి)** లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (17.06.2026) సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలా వీరభద్రస్వామివారికి ) విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది.కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేషఅభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది.ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది.కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది.తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ,గంధోదకం, భస్మోదకం,పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకం తోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

## పిల్లలకు పాఠ్యపుస్తకాలు ఉచిత పంపిచేసిన సర్పంచ్ రామంజి గౌడ్

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయినిగూడెంలో ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ సూర్యాపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు




**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 17** రాయనీగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిక్స్ టు టెన్త్ పిల్లలు ప్రైవేట్ స్కూళ్లకి వెళ్లకుండా గవర్నమెంట్ స్కూళ్లకు వెళ్లాలని సదుద్దేశంతో ప్రైవేట్ స్కూళ్లలో క్వాలిఫై లేని టీచర్లు ఉంటారు గవర్నమెంట్ స్కూళ్లలో మంచిగా చదివి ఉద్యోగం సంపాదించి క్వాలిఫై అయిన టీచర్లు ఉంటారు కాబట్టి ప్రతి ఒక్క పిల్లల తల్లిదండ్రులు పిల్లల్ని గవర్నమెంట్ స్కూల్కు పంపియవలసిందిగా సర్పంచ్ కోరారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి శత్రు నాయక్ ఏఏపిసి చైర్మన్ సుహాసిని గ్రామ కార్యదర్శి సునీత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ నాగమణి మరియు ఉపాధ్యాయుల బృందం పిల్లలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది

## టీ.వై.జె.ఎఫ్ (TYJF )యూనియన్ అందోల్ నియోజకవర్గం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**మన సమగ్ర ప్రజావాణి జూన్ 17 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీ.వై.జె.ఎఫ్) యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తనుగుల జితేందర్ రావు ఆదేశాల మేరకు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో అందోల్ నియోజకవర్గశీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీలో జోగ్యల్ల రాజు అధ్యక్షుడిగా, జెల్ల భాగయ్య ప్రధాన కార్యదర్శిగా, మాదిగ బుచ్చయ్య ఉపాధ్యక్షుడిగా, మదారి నాగరాజు కోశాధికారిగా, డాకూరి సుకుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నూతన బాధ్యతలు చేపట్టిన కమిటీ సభ్యులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, టీ.వై.జె.ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## పానీపూరి తో చిన్నారుల అస్వస్థత

- 20 మంది చిన్నారుల కు వైద్యం అందిస్తున్న వైద్యులు.
- పరామర్శించిన బి అర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్



**సిరిసిల్ల /ప్రజావాణి** పానీపూరి తిని 20 మందికి పైగా చిన్నారులు ఫుడ్ పాయిజన్ తో అస్వస్థత కు గురైన చిన్నారులను బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ పరామర్శించారు. తంగళ్లపెల్లి మండలం కేసీఆర్ నగర్‌లో పానీపూరి తిని అస్వస్థతకు గురైన చిన్నారులను సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను, తల్లిదండ్రులను అడిగి తెలుసుకుని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బల్యాల ప్రవీణ్, ఎస్.కె. అజ్జు, శశి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ధరలు రేపటి నుండి అమలుజమ్మికుంట మండల ఫోటో స్టూడియోల బంద్ జయప్రదం

- ఫోటో స్టూడియోల యజమానులు చేపట్టిన బంద్ విజయవంతం



**జమ్మికుంట జూన్ 17 (ప్రజావాణి)** జమ్మికుంట మండలంలోని ఫోటో స్టూడియోల యజమానులు చేపట్టిన బంద్ విజయవంతమైందని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఫోటోగ్రాఫర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఎండి ముస్తఫా పేర్కొన్నారు భవిష్యత్తులో కూడా ఇదే విధమైన ఐకమత్యాన్ని, సహాయ సహకారాలను కొనసాగించాలని ఆయన కోరారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రస్తుతం మార్కెట్‌లో ముడిసరుకుల ధరలు ప్రింటింగ్ ఖర్చులు మరియు స్టూడియో సంబంధిత వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయిఈ భారాన్ని దృష్టిలో ఉంచుకుని తప్పనిసరి పరిస్థితుల్లో ఫోటో స్టూడియోల సేవల ధరలను స్వల్పంగా సవరించడం జరిగింది. ఈ నూతన ధరలు రేపటి జూన్ 18 నుండి మండలంలోని అన్ని స్టూడియోలలో అమలులోకి వస్తాయి అని స్పష్టం చేశారు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారుఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు చిన్నింటి నాగేందర్ జమ్మికుంట మండల అధ్యక్షులు ఎండి. ముస్తఫా ఉపాధ్యక్షులు యండి అజార్ ప్రధాన కార్యదర్శి దొడ్డె ఆంజనేయులు కార్యవర్గ సభ్యులు పొనగంటి విజయ్రాజులతో పాటు ఫోటోగ్రాఫర్లు రత్నకుమార్ రాంబాబు రవి సునీల్ ఉపేందర్ తోట రాజేందర్ గౌతం నాని శ్రీను ప్రవీణ్ అంబాల హరీష్ సురోజు శ్రీనాథ్ మడుపు సంతోష్ జానీ ప్రేమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక ఇబ్బందులతో మహిళ ఆత్మహత్య





**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి జూన్ 17 (ప్రజావాణి):**ఆర్థిక ఇబ్బందులు తాళలేక మనస్తాపానికి గురై ఓ మహిళ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వెల్గటూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం...ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన మడ్డి ఇందిరా (43) గత కొంతకాలంగా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతోంది. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెందిన ఆమె, జూన్ 16 మంగళవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో తన కుమారుడు మణికంఠ నిద్రపోయిన తర్వాత ఇంట్లోని ఇనుప కొక్కేనికి చీరతో ఉరివేసుకుని ప్రాణాలు విడిచింది. మృతురాలి సోదరుడు, నేరేళ్ల గ్రామానికి చెందిన బైరి వినోద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్గటూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. తన అక్క మృతిపై ఎవరికీ ఎలాంటి అనుమానాలు లేవని వినోద్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహానికి శవ పంచనామా నిర్వహించినట్లు ఎస్ఐ ఉదయ్ కుమార్ వెల్లడించారు.

## మత్తును చిత్తు చేసే నశా ముక్త భారత్ అభియాన్

- మత్తు పదార్థాలకు,మాదకద్రవ్యాలకు యువత బానిసలైపోతున్నారు.
- వాటికి దూరంగా ఉండేందుకు గ్రామాల్లో అవగాహన సదస్సు జరిగింది.
- కోసంగి పురము లో సిఐ రామకృష్ణ ఆధ్వర్యములో అవగాహన సదస్సు జరిగింది
- విద్యార్థులు.యువతము ఎక్కువ శాతం ఈ వ్యవసనం కు. బానిస అవుతున్నారు .
- కాశీబుగ్గ సర్కిల్ ఇన్స్ పెక్టర్ వై రామకృష్ణ









**పలాస ప్రజావాణి ప్రతినిధి** మత్తును చిత్తు చేసే నషా ముక్తా భారత్ అబియాన్ మత్తు పదార్థాలకు , మాదక ద్రవ్యాలు కు యువత తీవ్రంగా కుటుంబాలు రోడ్డున పడుతున్నారని కాశీబుగ్గ సీఐ వై రామకృష్ణ తెలిపారు ఈ మేరకు ఉన్నతి అధికారలు ఆదేశాలు మేరకు ఇక్కడ కొసంగి పురము.లో. అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మాదక ద్రవ్య వినియోగదారుల సంఖ్య 6 కోట్లకు పైగా ఉంది. వీరిలో ఎక్కువ మంది 10 నుంచి 17 ఏళ్ల వయసు వారే. ఉన్నారనీ. అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడానికి దేశవ్యాప్తంగా 500 స్వచ్ఛంద సంస్థలకు ఆర్థిక సాయం అందిస్తోంది. ప్రజల భాగస్వామ్యంతో మాత్రమే ఈ రుగ్మతను నివారించగలమన్న ఆలోచనతో నశా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం కేంద్ర సామాజిక , న్యాయ మంత్రిత్వశాఖ నేతృత్వంలో మొదలైందనీ. గుర్తు.చేశారు. ఉసిరి రసం తాగడం వల్ల కలిగే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు మాదక ద్రవ్యాలు తీసుకుంటే వ్యసనపరుల్లో వివిధ విచిత్ర అనుభూతులు కలుగుతుంటాయనీ. మొదట్లో ఆనందం కలుగుతుందని, కానీ రానురాను శరీరంఆ ప్రభావాలు తట్టుకోలేదు. మునుపటిలా సంతోషం, ఆనందం కలగవు. అందువల్ల మరింత ఎక్కువ మోతాదులో తీసుకోవాలనే కోరిక కలుగుతుంది. కొంత కాలానికి అది కూడా చాలదు. రానురాను మోతాదు పెరిగిపోయి మెదడు లోని నాడీ కణాల్లో మార్పులు వస్తాయి. చివరికి మాదక ద్రవ్యాలు లేకపోతే ఉండలేని పరిస్థితి ఉందని సర్కిల్ ఇన్స్ పెక్టర్ వై రామకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ ఐ నరసింహ మూర్తి అలాగే పెద్ద ఎత్తున యువకులు. మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి...

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు అదనపు వెల్లడి.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 17**యాదాద్రి భువనగిరి జిల్లా లో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు ప్రభుత్వం అందించే నాణ్యమైన విద్యతో పాటు వివిధ రకాల సదుపాయాలను తల్లి దండ్రులకు వివరించి , ప్రజా ప్రతినిధుల సహకారంతో నమోదు పెంచే కృషి చేయాలని కోరారు. జిల్లా కలెక్టరేట్ నుండి జరిగిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల విద్యాధికారులు,కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు ,పంచాయతీ అధికారులు , ఇంజనీరింగ్ అధికారులు , మున్సిపల్ కమిషనర్లు , ఐ.ఈ ఆర్పీల సమావేశంలో పాల్గొని పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలలో ఉన్నత స్థాయిలో బోధన జరుగుతున్న విషయం , ఉన్న సదుపాయాలను సమాజానికి తెలియజేసి బడి బాటను విజయవంతం చేయాలన్నారు. విద్యార్థులకు వెంటనే బేస్ లైన్ సర్వే ఖచ్చితంగా నిర్వహించి , నాణ్యమైన విద్యను అందించే విధంగా ప్రత్యేక ప్రణాళికతో కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో ఉన్న విద్యార్థులకు అందరికీ ఆధార్ కార్డును అందించి , 100 శాతం యూ డైస్ లో నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలోని పాఠశాలల్లో అసంపూర్తిగా ఉన్న సివిల్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కోరారు. జిల్లాలో గుర్తించిన 62 శిధిలా వస్థలో ఉన్న పాఠశాల భవనాలను కూల్చి వేయడానికి సంబంధించిన అను మతులు మంజూరు చేసి , వర్షాలు రాక ముందే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో 4 సంవత్సరాలు పూర్తి అయిన పిల్లలు ప్రీ ప్రైమరీ పాఠశాలలలో , బడి ఈడు పిల్లలు అందరూ బడిలో ఉండేలా , ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా పెరిగేలా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి కోరారు. భవిత కేంద్రాల్లో దివ్యాంగ విద్యార్థుల సంఖ్య పెంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి , జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా టీ.జీ.ఈ.డబ్ల్యు , ఐ.డి.సి , డీ.ఈ.ఈ.ఎం శివ కుమార్ , మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు , సెక్టోరియల్ అధికారులు పెసరు లింగారెడ్డి , షేక్ జానీ ఆఫ్జన్ , శ్రీహరి అయ్యం గార్ , సి.హెచ్ రాధ , ఏ.ఎస్.సీ.ఓ నరహరి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించనీ పలాస జంట పట్టణాల్లో నీ ప్రైవేట్ బడులు?

- నిబంధనలకు బిన్నంగా యథేచ్ఛగా డొనేషన్లు, ఫీజుల వసూళ్లు ?
- ఫీజుల నియంత్రణలో సర్కార్ నిర్లక్ష్యం చేస్తున్నారు..
- పాటించని విద్యాహక్కు చట్టం నిబంధనలు బేఖాతరు













**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస జంట పట్టణాల్లో ప్రైవేట్ పాఠశాల లు విద్యను వ్యాపారంగా మలిచి యథేచ్ఛగా డొనేషన్లు, ఫీజులు వసూళ్లు చేస్తున్నాయి. ఫీజుల నియంత్రణకు చర్య లు తీసు కోవాల్సిన సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో వాటికి ఆడిందే ఆట..పాడిందే పాటగా మారింది. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలను విక్రయించొద్దని నిబంధనలున్నా అనేక పాఠశాలల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి మరీ విక్రయిస్తున్నారు. అన్ని ప్రాంతాల్లో ఈ వ్యాపారం జోరుగా సాగుతున్నది. కొత్త పాఠశాలలూ ఏర్ప డుతున్నాయి. కార్పొరేట్ స్థాయిలో విద్యనందిస్తామని చెబుతూ ఫీజులు, డొనేషన్లు, పుస్తకాలు, డ్రెస్సులు, ట్రాన్స్‌పోర్టు పేరుతో ఒక్కో విద్యార్థి నుంచి భారీ స్థాయిలో ఫీజులు వసూలుచేస్తున్నారు. ఇక్కడ ఫీజులు , ట్యూషన్ ఫీజులు ,డొనేషన్లు ,పుస్తకాలు , అలాగే రవాణా ఛార్జీలు పేరుతో భారీగా విద్యార్థులు వద్ద అక్రం విద్యా వ్యాపారం సాగు తుంది. జిల్లా విద్యా శాఖ అధికారులు జోక్యం చేసుకొని ఇక్కడ విద్యార్థులకు న్యాయము చేయాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు.

## హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలకు మురుగు నీటి శుద్ధీకరణకు 45 కోట్ల నిధులు మంజూరు

- హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీకి ఎస్టీపీమురుగు నీటి శుద్ధీకరణ మంజూరు
- మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేసిన హుజురాబాద్ మురుగు నీటి శుద్ధీకరణ ప్రాజెక్ట్ సంబంధించి అధికారుల దృష్టికి,ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన ప్రణవ్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హుజురాబాద్,జమ్మికుంట ప్రజల పక్షాన ధన్యవాదాలు

రాష్ట్రంలో మున్సిపల్ లో పెరుగుతున్న జనాభావాటి నుండి నిత్యం మురుగునీరు వెలువడుతున్న నేపథ్యంలో నీటిని శుద్ధి చేసి పర్యావరణాన్ని కాపాడేందుకు మురుగునీటిని శుద్ధీకరణ చేసే కర్మాగారాన్ని(ఎస్టీపీలను) హుజురాబాద్,జమ్మికుంట మున్సిపాలిటీలో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పచ్చ జెండా ఊపిందని దానికి సంబంధించి జీవోను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారుప్లాంట్ ఏర్పాటుకు హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలకు 45 కోట్ల నిధులు మంజూరు చేసినట్టు,మురుగు నీరు శుద్ధిచేసే కర్మాగారాలు హుజురాబాద్ లో 2,జమ్మికుంట మున్సిపల్ కు ఒకటి కేటాయించదని, దానికోసం అధికారులతో ఇక్కడున్న పరిస్థితులను ముఖ్యమంత్రి,అధికారుల దృష్టికి ప్రణవ్ తీసుకెళ్లగా మంజూరు చేసినట్టు తెలిపారు. మున్సిపల్ లో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా తీరుస్తామనీ,ఈ కర్మాగారాన్ని మున్సిపాలిటీలకు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు





# నేషనల్ అప్రెంటీస్ షిప్ ట్రైనింగ్ స్కీం ను సద్వినియోగం చేసుకోవాలి

● జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** నేషనల్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ స్కీమ్ ( 2.0) ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులు, సంస్థలతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,నేషనల్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ స్కీమ్ లో పాలిటెక్నిక్, డిగ్రీ విద్యార్థులు, సంస్థలు భాగస్వాములు కావాలని అన్నారు. నేషనల్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ స్కీమ్ ' ద్వారా తెలంగాణలోని యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఇంజనీరింగ్, డిప్లొమా, ఆర్ట్స్, సైన్స్, కామర్స్ అభ్యసించిన యువతకు పరిశ్రమలలో నైపుణ్య శిక్షణ (ాలఅ్ప్రవ-జీశీఎ ఽత్ఘఱఅఱఅస్త్ర) అందించడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని కలెక్టర్ అన్నారు.ఈ పథకం ద్వారా పరిశ్రమలు తమకు అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను సులభంగా ఎంపిక చేసుకోవచ్చని, శిక్షణ పొందుతున్న అప్రెంటిస్‌లకు ఇచ్చే స్టైఫండ్‌లో ప్రభుత్వ వాటా నేరుగా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ద్వారా అభ్యర్థుల ఖాతాలకు జమ చేయబడుతుందని తెలిపారు. అప్రెంటిస్‌షిప్ పూర్తయిన తర్వాత సంస్థలకు నేరుగా పరిశ్రమ ప్రమాణాలకు తగ్గట్టుగా తయారైన ఉద్యోగులు లభిస్తారని కలెక్టర్ అన్నారు. నేషనల్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ స్కీమ్ ( 2.0) పోర్టల్ ద్వారా సంస్థలు అప్రెంటిస్ ఖాళీలను ప్రకటించడం, దరఖాస్తులను పరిశీలించడం, కాంట్రాక్టులను సృష్టించడం వంటివి పూర్తిగా డిజిటల్ విధానంలో చేసుకోవచ్చని కలెక్టర్ అన్నారు. తెలంగాణలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్, ఎంఎస్ఎంఈ సంస్థలు అప్రెంటిస్‌లను నియమించుకోవడానికి నేషనల్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ స్కీమ్ అధికారిక పోర్టల్‌లో తమ సంస్థను నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జి.ఎం. పరిశ్రమల శాఖ ప్రవీణ్ కుమార్ , లీడ్ బ్యాంకు మేనేజర్ రవి ప్రసాద్, ఆర్టీవో శ్రీనివాస రావు, ఇడి ఎస్సి కార్పొరేషన్ ముజాహిద్, డిడి గిరిజన శాఖ విజయలక్ష్మి, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాస చారి,జిల్లా ఉపాధికల్పన అధికారిణి మాధవి, పరిశ్రమల శాఖ ఏడి నకుల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి నాయకులు



**రాయికల్, జూన్ 18 (ప్రజావాణి):** రాయికల్ పట్టణానికి చెందిన చిక్కాల రాజం ఇటీవల మరణించగా, బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను జగిత్యాల నియోజకవర్గ టిడిపి అడహాక్ కమిటీ కన్వీనర్ సోమ నారాయణ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాధిత కుటుంబ సభ్యులైన రాజం భార్య చంద్రకళ, పిల్లలను కలిసి ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వం, పార్టీ తమకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బొల్లారపు రాజేశం,మారంపల్లి సాయిలు, పల్లికొండ రాజేశం తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆర్ టి ఐ సాధన కమిటీ అధ్యక్షుడిగా ఆకునూరి కుమారస్వామి ఏకగ్రీవ ఎన్నిక



**జమ్మికుంట జూన్ 17 (ప్రజావాణి):**కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండల పరిధిలోని చెల్పూర్ గ్రామంలో సమాచార హక్కు చట్టం (ఆర్.టి.ఐ) సాధన కమిటీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చెల్పూర్ గ్రామ ఆర్.టి.ఐ నూతన అధ్యక్షుడిగా ఆకునూరి కుమారస్వామిని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుతన ఏకగ్రీవ నియామకానికి సహకరించిన ఆర్.టి.ఐ సాధన కమిటీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్ , కాట్రపల్లి గ్రామ అధ్యక్షులు ఎం. రాజు హుజూరాబాద్ మండల ప్రధాన కార్యదర్శి బండ నరేందర్ నూతన అధ్యక్షులు ఆకునూరి కుమారస్వామి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని, సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు మరింత చేరువగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# ఎస్ ఐ ఆర్ డిజిటల్ సమీక్ష అవగాహన సదస్సు

● సూర్యాపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్









**ప్రజావాణి మిర్యాలగూడ జూన్ 17 :**మిర్యాలగూడలో ఘనంగా డిజిటల్ మెంబర్‌షిప్ ఎస్ ఐ ఆర్ సమీక్షా సమావేశం కేడర్‌లో నూతన ఉత్సాహం నింపిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో కదంతొక్కిన గులాబీ దళం మిర్యాలగూడలోరాబోయే రోజుల్లో రాజకీయంగా సరికొత్త వ్యూహాలతో దూసుకు పోయేందుకు,పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు భారత్ రాష్ట్ర సమితి బీఆర్ఎస్ శ్రేణులు సన్నద్ధమయ్యాయి. మిర్యాలగూడ టౌన్ నందిపహాడ్ లోని టి ఎన్ ఆర్ గార్డెన్స్ లో మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగింది అని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి నియోజకవర్గ నలుమూలల నుండి పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.ఈ ముఖ్య సమాలోచనల వేదికపైకి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి , ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ డిజిటల్ మెంబర్షిప్ ఇంచార్జ్ డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ , మిర్యాలగూడ బీఆర్ఎస్ పార్టీ డిజిటల్ మెంబర్షిప్ ఇంచార్జ్ మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ , మరియు ఎమ్మెల్సీ కోటి రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి విచ్చేశారు సభ్యత్వ నమోదు ఎస్ ఐ ఆర్ ప్రక్రియే పార్టీకి శ్రీరామరక్షనేతల పిలుపు సమావేశంలో ప్రధానంగా పార్టీ డిజిటల్ మెంబర్షిప్ సభ్యత్వ నమోదు) కార్యక్రమం మరియు ఎస్ ఐ ఆర్ సోషల్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై సుదీర్ఘంగా వివరించి పార్టీకి కార్యకర్తలే బలమైన పునాది. డిజిటల్ మెంబర్‌షిప్ ద్వారా ప్రతి ఒక్క కార్యకర్తను డిజిటల్‌గా అనుసంధానం చేసి, పార్టీ అండగా నిలుస్తుంది. అలాగే ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైంది. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో దృష్టి సారించాలి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, ఓటర్ల జాబితాలో అక్రమాలను అడ్డుకునేలా గులాబీ సైన్యం అప్రమత్తంగా ఉండాలి పిలుపునిచ్చారు ముఖ్య నేతల ఉద్ఘాటన రాజకీయ తీర్మానాలు క్షేత్రస్థాయి పోరాటాలకు సన్నద్ధం అనిఈ సమావేశం కేవలం అంతర్గత సమీక్షకే పరిమితం కాకుండా, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కేడర్‌కు దిశా నిర్దేశం చేసింది. ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేయాలని, కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు నల్లమోతు భాస్కర్ నాయకత్వాని మిర్యాలగూడ నియోజకవర్గంలో నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సమున్నత ఐక్యతతో పనిచేస్తున్నాయని,నియోజకవర్గాన్ని బీఆర్ఎస్ కోటగా మార్చడం లో ఆయన కషి అనన్య సామాన్యమని నేతలు కొనియాడారు డిజిటల్ మెంబర్‌షిప్ మిర్యాలగూడ నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో డిజిటల్ మెంబర్‌షిప్ పూర్తి చేసి, ఉమ్మడి జిల్లాలోనే అగ్రగామిగా నిలపాలని ఇంచార్జ్ డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మరియు బడుగుల లింగయ్య యాదవ్ పిలుపునిచ్చారు. కార్యకర్తలకు భరోసా: పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్త కు బిఆర్ఎస్ అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి భరోసా ఉంటుందని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో అల్లుబెల్లి అమరేందర్ రెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, దుర్గంపూడి నారాయణ రెడ్డి, ఎండి.మోశిన్ అలీ, ఎండి. యూసుఫ్, నల్లమోతు సిద్ధార్థ, ధనావాత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, జొన్నలగడ్డ రంగా రెడ్డి, ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి,ఎండి.ఇలియాస్ ఖాన్,అంగోతు హతిరాం నాయక్, ఎండి.మగ్దూం పాషా,పెద్ది శ్రీనివాస గౌడ్,మట్టపల్లి సైదయ్య యాదవ్, పాలుట్ల బాబయ్య, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి,ధనావాత్ బాలాజీ నాయక్, చిర్ర మల్లయ్య యాదవ్, కుందూరు వీరకోటి రెడ్డి,కుర్ర సేవా నాయక్, కట్టా మల్లేష్ గౌడ్, మజ్జిగపు ఒబస-ష్ఘుఝతీ రెడ్డి, పెలపోలు తిరుపతమ్మ,పద్మశెట్టి కోటేశ్వర రావు,ఎండి.మజీద్, షహనాజ్ బేగం, ఎండి.షోయబ్, దైద సత్యం, చౌగాని బిక్షం గౌడ్, పోకల రాజు, కుర్ర చైతన్య,పాశం నరసింహ రెడ్డి, అమరావతి సైదులు, ఎర్రమల్ల దినేష్, పెండ్యాల పద్మ, కోదాటి రామా,పాశం హైమవతి,నల్లగంతుల నాగభూషణం, జేరిపోతుల రాములు గౌడ్, చలికంటి యాదగిరి, అంబటి వెంకట్ రెడ్డి, గంగుల బిక్షం యాదవ్, రామావత్ చంటి,వజ్రం,మర్రి అంజి బాబు, పాలరపు సత్యనారాయణ,రవీందర్ నాయక్, పోలు నాగార్జున, బండి వెంకటేశ్వర్లు, కొత్త మారెడ్డి,వల్లపట్ల వినోద్, కుర్ర శ్రీను నాయక్, ఎల్లుబెల్లి నాగరాజు, చిన్న నాయక్,సోము సైది రెడ్డి, బాల్ సత్యనారాయణ,రాయికింది సైదులు,రాబర్ట్, రామావత్ భిమ్లు నాయక్, పునాటి లక్ష్మీనారాయణ,పాచు నాయక్,ఎర్ర శ్రీను, ముని నాయక్, తిరుపతయ్య నాయుడు, భూక్య రాంబాబు,ఐల వెంకన్న, కోలా నాగరాజు, ఫణి కుమార్, కతోజు వినోద్ కుమార్,అయిలేని రామకృష్ణ,షేక్ ఫయాజ్, మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని మాజీ వైస్ చైర్మన్లు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, సింగిల్ విండో చైర్మన్లు, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్ లు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, టౌన్ మరియు మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, సోషల్ మీడియా వారియర్స్ మరియు వందలాది మంది గులాబీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఎయిమ్స్ లో తొలి స్టాండింగ్ ఎస్టేట్ కమిటీ సమావేశం....

● పాల్గొన్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.






**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 17** ఎయిమ్స్ బీబీనగర్ తొలి స్టాండింగ్ ఎస్టేట్ కమిటీ సమావేశంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎయిమ్స్ హాస్పిటల్ దగ్గర ఎంపీ చామలను కలిసి శాలువాలతో సన్మానించిన కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ , పంజాల రామాంజనేయులు గౌడ్ , చామల యువసేన సభ్యులు మహమ్మద్ అతుడ్ బాయ్ , ఈ సంస్థ అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించమని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. ఫేజ్-1 నిర్మాణ పనుల పురోగతి , కనెక్టివిటీ , ప్రజా రవాణా , రోగుల సౌకర్యాల మెరుగు దల , విశ్రామ్ సదన్ నిర్మాణం , రూరల్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు , డెంటిస్ట్రీ విభాగం బలో పేతం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించాం.ఎయిమ్స్ బీబీనగర్‌ను అత్యాధునిక వైద్య సేవలు , నాణ్యమైన వైద్య విద్య , పరిశోధనలో దేశంలోనే ఆదర్శ సంస్థగా తీర్చి దిద్దడమే లక్ష్యం. తెలంగాణ ప్రజలకు మరింత చేరువైన , సమర్థవంతమైన ఆరోగ్య సేవలు అందించే కేంద్రంగా బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రి ఎదగాలని ఆకాంక్షిస్తున్నమన్నారు.

# "లోకంలో డబ్బు, హోదా కంటే చిన్ననాటి మధురమైన స్నేహబంధమే గొప్పది"



**బెజ్జంకి,జూన్ 17(ప్రజావాణి)**నేటి సమాజంలో డబ్బు, హోదా, ఆస్తులు మనిషికి గౌరవాన్ని తీసుకురాగలవు. కానీ చిన్ననాటి స్నేహితులతో ఏర్పడిన అనుబంధం మాత్రం జీవితాంతం మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుంది. చిన్నతనం లో కలిసి ఆడుకున్న రోజులు, పంచుకున్న ఆనందాలు, కష్టసుఖాల్లో ఒకరికొకరు అండగా నిలిచిన క్షణాలు ఎప్పటికీ మరువలేనివి.కాలం గడిచినా, పరిస్థితులు మారినా, ఎవరు ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా బాల్య స్నేహితులను కలిసినప్పుడు కలిగే ఆనందం మాటల్లో చెప్పలేనిది. డబ్బు, హోదా తాత్కాలికమైనవైతే, నిజమైన స్నేహబంధం శాశ్వతమైనది. అందుకే లోకంలో ఏ సంపదకన్నా చిన్ననాటి మధురమైన స్నేహబంధమే ఎంతో గొప్పదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# బిస్లరీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే కలెక్టరేట్ ముట్టడి చేస్తాం: బాగారెడ్డి

● సమ్మెకు సీబీఎల్, పార్లే సినర్జీ యూనియన్ల సంపూర్ణ మద్దతు







**పటాన్చెరు, జూన్ 17 (ప్రజావాణి):** పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలోని బిస్లరీ ఇంటర్నేషనల్ పరిశ్రమలో కార్మికుల సమ్మె ఆరో రోజుకు చేరుకుంది. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి, చట్టవిరుద్ధంగా తొలగించిన ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని, లేకుంటే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు అతిమేల మానిక్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, సీబీఎల్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పీ. భాగారెడ్డి హెచ్చరించారు.బిస్లరీ కార్మికుల సమ్మెకు మద్దతుగా సీబీఎల్ బీర్ యూనియన్, పార్లే సినర్జీ ఎంప్లాయీస్ యూనియన్లు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి, కార్మికులతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా పేరుగాంచిన బిస్లరీ సంస్థలో పనిచేసే కార్మికుల పరిస్థితి మాత్రం ఆందోళనకరంగా ఉందన్నారు కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, హక్కుల పరిరక్షణ వంటి అంశాలను యాజమాన్యం పూర్తిగా విస్మరిస్తోందని ఆరోపించారు. కార్మికుల శ్రమతో కోట్లాది రూపాయల లాభాలు ఆర్జిస్తున్న యాజమాన్యం, వారి సంక్షేమం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.చట్టబద్ధంగా యూనియన్ ఏర్పాటు చేసుకోవడం కార్మికుల హక్కు అని, యూనియన్ ఏర్పాటు చేసినందుకే ఉద్యోగాల నుంచి తొలగించడం అన్యాయమని పేర్కొన్నారు. బిస్లరీ యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలను విరమించి, తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, యూనియన్ ను గుర్తించి వేతన ఒప్పందం కుదుర్చాలని డిమాండ్ చేశారు.కార్మిక శాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం తక్షణమే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీబీఎల్ యూనియన్ నాయకులు మల్లారెడ్డి, విష్ణు, విట్టల్, పార్లే యూనియన్ నాయకుడు రాజు, సినర్జీ యూనియన్ జనరల్ సెక్రటరీ శాంత్‌కుమార్, బిస్లరీ యూనియన్ నాయకులు శేఖర్ రెడ్డి, నవీన్, నాగరాజు,ప్రవీణ్ గౌడ్, శ్రీశైలం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి అభివృద్ధి కార్యక్రమాలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో ప్రభుత్వ విప్ విజయరమణరావు భేటీ



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జూన్ 17హైదరాబాద్,:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లును తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, చేపట్టాల్సిన కొత్త ప్రాజెక్టులు, ప్రజల అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన చర్యల గురించి ఉప ముఖ్యమంత్రికి విజయరమణరావు వివరించినట్లు తెలిసింది.ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని ఆయన కోరగా, ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, ఓదెల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్‌సాగర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు



**నంద్యాల జిల్లా శ్రీశైలం జూన్ 17 (ప్రజావాణి)** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (17.06.2026) శ్రీ ఎస్.వి.బి నృత్యాలయం, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది.ఈ కార్యక్రమములో గణపతి ప్రార్థన, మూషికవాహన, శివ శివ శంకరా తదితర గీతాలకు శర్వాణిశ్రియ, వాణి, విద్యాధరి, సంజన, కీర్తన, మేఘన తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు.కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామి అమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# మందమర్రిలో నకిలీ విత్తనాల దందా

- అధికారులు అండదండలతో "సురేశుడి" ఆగడాలు
- పెట్రేగిపోతున్న నకిలీ విత్తనాల మాఫియా



**మందమర్రి, జూన్ 17 (మన ప్రజావాణి):** జిల్లాలో మందమర్రి కేంద్రంగా ప్రభుత్వ నిషేధిత బిటి 3 నకిలీ పత్తి విత్తనాల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. మందమర్రికి చెందిన వ్యక్తి పెద్ద మొత్తంలో నకిలీ పత్తి విత్తనాలను దిగుమతి చేసి, జిల్లా వ్యాప్తంగా గల పత్తి రైతులకు సరఫరా చేస్తూ, లక్షలు గడిస్తున్నారు. జిల్లాలో పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధుల అండదండలు కలిగి ఉండటంతో "సురేశుడు" సినిమా రేంజ్ లో తన అక్రమ పత్తి విత్తనాల వ్యాపారాన్ని జిల్లాలో యదేచ్ఛగా కొనసాగిస్తున్నాడు. జిల్లాలో అక్కడక్కడ నకిలీ పత్తి విత్తనాలు అరికడుతున్నట్లు ప్రకటనలు పోలీస్ వ్యవస్థ నుండి వస్తున్నప్పటికీ అది పూర్తిగా అక్రమ వ్యాపారంలో కేవలం 10 శాతం సైతం లేదని పలువురు తెలుపుతున్నారు. గతంలో మందమర్రికి చెందిన వ్యక్తి "శివైక్యం" చెందిన అనంతరం అక్రమ వ్యాపారంలో అడుగు పెట్టిన సురేశుడు తన వ్యాపార సామ్రాజ్యాన్ని జిల్లాలో విస్తృతంగా విస్తరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడ, గుంటూరు తదితర ప్రాంతాల నుండి పెద్ద మొత్తంలో బిటి 3 నకిలీ పత్తి విత్తనాలను వివిధ మార్గాలలో జిల్లాకు తీసుకువచ్చి, ఇక్కడ నుండి చిన్న చిన్న మొత్తాలుగా జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన చైన్ సిస్టంతో సరఫరా చేస్తూ, నకిలీ పత్తి విత్తన వ్యాపారంలో కోట్లకు పడగలేతున్నాడు. జిల్లాలోని పలువురు పోలీస్, వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధుల అండదండలు కలిగి ఉండడంతో "సురేశుడి" అక్రమ వ్యాపారానికి అడ్డు అదుపు లేకుండా పోయింది. చివరికి తమ అక్రమ వ్యాపారానికి సంబంధించిన సమాచారం బహిర్గతం చేస్తున్నారనే నెపంతో ఆదివారం జిల్లాలోని భీమిని మండలంలోని కొంతమంది యువకులపై దాడి చేయడం జిల్లా వ్యాప్తంగా చర్చనీయమైనది. అక్రమ వ్యాపారం చేయడమే కాకుండా వ్యాపారానికి అడ్డుస్తున్న యువకులపై దాడి చేయడం జిల్లాలో అక్రమ పత్తి వ్యాపారం చేసే అక్రమార్కులు ఏ విధంగా రెచ్చిపోయి ఆగడాలకు పాల్పడుతున్నాడో అవకతమవుతుంది.



**అవగాహన కల్పిస్తున్న ఫలితం శూన్యం**

గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయ అధికారులు, పోలీసు వ్యవస్థ జిల్లాలో నకిలీ పత్తి విత్తనాల అక్రమ దందాను అరికట్టేందుకు విశేష కృషి జరుపుతున్నారు. ఇందులో భాగంగా విస్తృత తనిఖీలు చేపట్టడంతో పాటు రైతులకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ, నకిలీ పత్తి విత్తనాల వ్యవస్థను రూపుమాపేందుకు శాయశక్తుల కృషిచేయడమే కాకుండా విస్తృతంగా తనిఖీలు చేపట్టి, కొంత మంది నిందితులను అదుపులోకి తీసుకోవడంతో పాటు నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకోవడం వంటి చర్యలు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతూనే ఉన్నాయి. అయినాప్పటికీ దొరుకుతున్న విత్తనాలు పూర్తి సరఫరాలో కేవలం 10 శాతమే మాత్రమే లభిస్తున్నాయనే ఉహాగానాలు సైతం ప్రజల్లో లేకపోలేదు. రైతుల్లో ఉన్న నిరక్షరాస్యతను, వారి అవగాహన లేమిని, ఆసరా చేసుకొని, అక్రమ వ్యాపారులు రైతుల కష్టార్జితాన్ని దోచుకుంటూ, కోట్లు గడిస్తున్నారు. ఈ వ్యాపారంలో అక్రమార్కులు కోట్లు గడిస్తుండగా, అధికారులకు అందే కాడికి అందుతుండగా, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు మాత్రం పత్తి చేను ఎదగక నష్టం వాటిల్లడమే కాకుండా, రసీదు లేని, ప్రభుత్వ నిషేధిత నకిలీ పత్తి విత్తనాలు కొనుగోలు చేయడంతో పంట బీమా రాక చివరికి రైతుకు కన్నీళ్లే మిగులుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి, మందమర్రి కేంద్రంగా అక్రమ పత్తి విత్తనాల వ్యాపారాన్ని కొనసాగిస్తూ, రైతులకే కాకుండా పర్యావరణానికి సైతం హాని కలిగిస్తూ, ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్న సదరు వ్యక్తిని అక్రమార్జానకు అడ్డుకట్ట వేసి, వ్యక్తితో పాటు అతనికి అండగా ఉన్న అధికారులు, వ్యాపారానికి తోడ్పాటు అందిస్తున్న వారిపై సైతం కఠిన చర్యలు తీసుకొని, జిల్లాలో నకిలీ పత్తి విత్తనాల వ్యాపారాన్ని పూర్తిగా నివారించి, రైతులను ఆదుకోవాలని పలువురు మేధావులు కోరుతున్నారు.

## ఉస్మానియా డెంటల్ కాలేజ్ ప్రిన్సిపల్ సంచలన నిర్ణయం.. 12 మంది విద్యార్థుల సస్పెండ్




**హైదరాబాద్, జూన్ 17:** నగరంలోని ఉస్మానియా డెంటల్ కాలేజీలో కలకలం రేపిన ర్యాగింగ్ ఉదంతంపై ప్రిన్సిపల్ సర్జీవ్ సింగ్ యాదవ్.. ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ కీలక విషయాలను వెల్లడించారు. జూన్ తొమ్మిదో తేదీన కాలేజీలో ప్రథమ సంవత్సరం చదువుతున్న బీడీఎస్ (దీణూ) విద్యార్థులు తమపై సీనియర్లు ర్యాగింగ్‌కు పాల్పడుతున్నారంటూ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు అందిన వెంటనే స్పందించిన కాలేజీ యాజమాన్యం, ఆ రోజే సదరు ఫైనల్ ఇయర్ విద్యార్థులను పిలిపించి గట్టిగా మందలించింది. , యాజమాన్యం హెచ్చరించిన 24 గంటలు తిరగకముందే సీనియర్ విద్యార్థులు మరోసారి ర్యాంకింగ్‌కు పాల్పడ్డారు. నిబంధనలను ఉల్లంఘించి ర్యాగింగ్‌కు పాల్పడిన మొత్తం 12 మంది విద్యార్థులను కాలేజీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సర్జీవ్ సింగ్ యాదవ్ మాట్లాడుతూ.. 'జూనియర్లతో సీనియర్లు ఆల్కహాల్, సిగరెట్లు తెప్పించడంతో పాటూ కూలర్లలో నీళ్లు నింపడం వంటి పనులు చేయిస్తూ వేధించేవారు. ర్యాగింగ్ భయంతో మూడో సంవత్సరం చదువుతున్న కొందరు బాధితులు హాస్టల్ గదుల నుంచి బయటకు రావడానికి కూడా భయపడిపోయారు. ర్యాగింగ్‌కు పాల్పడిన థర్డ్ ఇయర్ విద్యార్థులపై గతంలోనూ ఎన్నో ఫిర్యాదులు వచ్చాయి. గత ఏడాది డిసెంబర్ 31వ తేదీన హాస్టల్లోని సీసీ కెమెరాలను పగలగొట్టడమే కాకుండా, ఇతర విద్యార్థులను కూడా తీవ్రంగా ఇబ్బంది పెట్టారు. ఆ సమయంలో వారిపై చర్యలు తీసుకోవడానికి సిద్ధమవ్వగా, సదరు విద్యార్థులు యాజమాన్యానికి క్షమాపణలు చెప్పి, మరోసారి ఇలాంటి తప్పులు చేయబోమని నమ్మించారు. కానీ, వాళ్ల బుద్ధి మారలేదు.. మరోసారి అదే తరహా ప్రవర్తనతో జూనియర్లను వేధించారు. ఈ క్రమంలోనే 12 మంది విద్యార్థులను సస్పెండ్ చేశాం. అలా చేయడం వల్ల పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రుల బాధ్యత కూడా ఎంతో ఉంటుందని కాలేజ్ యాజమాన్యం అభిప్రాయం' అని అన్నారు.

## 'సర్' ప్రక్రియలో ముస్లింల ఓట్లే టార్గెట్ చేస్తారు.



**హైదరాబాద్, జూన్ 17 :** 'సర్' ప్రక్రియతో ము స్లింల ఓట్లను తొలగించే అవకాశముందని తెలంగాణ మంత్రి అజారుద్దీన్ షాకింగ్ కామెంట్స్ చేశారు. 'సర్' అందరి అంశమైనా.. ముస్లింల ఓట్లనే టార్గెట్ చేస్తారని ఆరోపించారు. పశ్చిమబెంగాల్, బిహార్‌లో ముస్లింల ఓట్లు తొలగించి బీజేపీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. తెలంగాణలోనూ అలాంటి కుట్రలకు పాల్పడే ఛాన్స్ ఉందని ఆరోపిం చారు. (బుధవారం) గాంధీభవన్‌లో మీడియా తో మంత్రి అజారుద్దీన్ మాట్లాడారు. 'సర్' అంశంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచి ంచారు. ఎవరి ఓటుని వాళ్లే కాపాడుకునే బాధ్యత తీసుకోవాలని సూచించారు. 'సర్'లో తొలగించే ఓట్లతో గెలుపు, ఓటములు ఆధారపడి ఉంటాయని పేర్కొన్నారు. తెలుగులో మాట్లాడటం ఇబ్బందిగా ఉంటుంది..తాను ఎప్పుడూ మాట్లాడినా.. నిజాయితీగా మాట్లాడు తానని మంత్రి అజారుద్దీన్ తెలిపారు. తనకు తెలుగు రాయడం, చదవడం వచ్చు అని వివరించారు. తెలుగులో మాట్లాడటం మాత్రం కొంత ఇబ్బందిగా ఉంటుందని అన్నారు. చిన్నప్పుడు తెలుగులో రాయడం, చదవడం ప్రాక్టీస్ చేసేవాడినని తెలిపారు. తెలుగులో మా ట్లాడితే తప్పులు పోతే కొంత ఇబ్బందిగా ఉం టుందని చెప్పారు. తనకు సులువుగా ఉండే భాషలోనే తాను మాట్లాడుతానని అన్నారు. తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు అనవసరపు విమర్శలు చేస్తూనే ఉంటాయని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో అద్భుతమైన అందిస్తున్నామని వ్యాఖ్యానించారు.

## లంచాలు ఆర్జించే అధికారులపై అవినీతి నిరోధక శాఖ కొరడా




**హైదరాబాద్ :** ప్రస్తుతం కొందరు అధికారులు చాప కింద నీరులా అవినీతికి పాల్పడుతున్నారు. గుట్టుచ ప్పుడు కాకుండా లంచాలు తీసుకుంటూ అక్రమ ంగా ఆస్తులను పోగేసుకు ంటున్నారు. ఇలాంటివి అధికమవుతుండటంతో అవినీతి నిరోధకశాఖ వీటిపై దృష్టిసారించింది. గడచిన 13 రోజుల్లోనే ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు మూడు నమోదు చేసి అధికారుల చిట్టా బయటపెట్టింది. అక్రమార్కుల పై ఏసీబీ కొరడా ఝుళిపిస్తుండటం తో అంతా అప్రమత్తమవుతున్నారు. నిదర్శనంగా పలు ఘటనలు : అధికారిక లెక్కల ప్రకారం గడిచిన 13 రోజుల్లో ఏసీబీ రూ.36.9 కోట్ల అక్రమార్జనను గుర్తించింది. లంచాలు తీసుకొని దొరికిన వారిలో, ఎవరి ఆస్తిని లెక్కించినా మార్కెట్ విలువ ప్రకారం రూ.100 కోట్లకు పైనే ఉంటుందని తేలింది. కాళేశ్వరం మాజీ ఈఎన్సీలు మురళీధర్‌రావు, భూక్యా హరిరామ్, ఇరిగేషన్ ఈఈ నూనె శ్రీధర్ నుంచి ఇటీవల అనిశాకు చిక్కిన, హైదరాబాద్ మెట్రోవాటర్ బోర్డు జనరల్ మేనేజర్ అనంత లక్ష్మీకుమార్, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ మర్రి వంశీమోహన్, ఈ నెలలో దొరికిన భుజంగరావు, మోహన్ నాయక్, నరహరిరావుల ఉదంతాలే ఇందుకు నిదర్శనం. లంచాల్లో మొదటి స్థానంలో పోలీసులే : లంచాలు తీసుకొని ఏసీబీకి చిక్కుతున్న వారిని గమనిస్తే అధికంగా ప్రజలతో ప్రత్యక్షంగా సంబంధాలు ఉన్న అధికారులే అధికంగా ఉన్నారని తెలుస్తోంది. వీరంతా ప్రజలను లంచాలు ఇవ్వాలని పీడిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ సంవత్సరం ఏసీబీ చేసిన రైడ్లలో పోలీసు అధికారులే ఎక్కువగా ఉన్నారు. అన్యాయం జరిగిందని పోలీసుల దగ్గరకు వెళ్తే, అమాయకుల దగ్గర నుంచే పైసలు లాగుతున్నారనే విమర్శలు బలంగా ఉన్నాయి. ఈ ఏడాది జూన్ 16 వరకు ఏకంగా 14 కేసులు పోలీసులపైనే నమోదు అయ్యాయి. తర్వాత స్థానంలో రెవెన్యూ డిపార్ట్‌మెంట్ : పోలీసుల తర్వాత అధికంగా లంచాలకు పాల్పడుతున్నది రెవెన్యూశాఖ. ప్రతి కుటుంబానికి నిత్య జీవితంలో రెవెన్యూ శాఖతో సంబంధం ఉంటుంది. దీనివల్ల ప్రతి ఒక్కరి దగ్గర ఎంతో కొంత లంచాలు తీసుకొనేందుకే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇక నగరా లు, పట్టణాలు, గ్రామాల్లో పంచాయతీ వ్యవహారాలను చూసేందుకు చాలా వరకు ప్రజలను లంచం అడుగుతున్నారు. ఈ విధంగా ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకొని దొరికిన కాడికి దోచుకుంటున్నారు. ఇదంతా అవినీతికి పరాకాష్ఠగా మారింది. అభివృద్ధి పనుల్లో అవినీతి వరద : అక్రమార్జనలో అధికంగా లాగుతుంది మాత్రం అభివృద్ధి పనులు చేయిస్తున్న అధికారులనే తెలుస్తోంది. ఎందుకంటే ప్రభుత్వాలు రూ.వేల కోట్లతో అభివృద్ధి పనులను చేపడుతున్నాయి. ఈ బాధ్యతలు తీసుకున్న అధికారులు అక్రమంగా లబ్ధి పొందుతున్నారు. అధికారిక లెక్కల ప్రకారం నీటిపారుదలశాఖ చేసిన విశ్రాంత ఈఎన్సీ మురళీధర్‌రావు వద్ద రూ.9.42 కోట్లు గుర్తించగా, ఈఈగా పనిచేసిన నూనె శ్రీధర్ వద్ద రూ.7 కోట్లు, కాళేశ్వరం ఈఎన్సీగా పనిచేసిన భూక్యా హరిరామ్ వద్ద రూ.5.26 కోట్ల అక్రమాస్తులను ఏసీబీ అధికారులు గుర్తించారు. రవాణాశాఖలోనూ అధికంగా అక్రమార్జన : రోడ్లు, భవనాల అభివృద్ధి అంటూ అధికారులు అందినకాడికి దోచుకుంటున్నారు. వీటికి సంబంధించిన ఉదంతాలు ఇటీవలి కాలంలో ఎన్నో బయటపడ్డాయి. మహబూబ్‌నగర్ రవాణాశాఖ ఉప కమిషనర్ కిషన్ రూ.12.72 కోట్లు కూడబెట్టినట్లు బయటపడింది. ఈ నెలలో అదనపు ఎస్పీ (సస్పెన్షన్) భుజంగరావు రూ.5.92 కోట్లు, రోడ్లు, భవనాల శాఖ ఈఎన్సీ మోహన్‌నాయక్ రూ.17.94 కోట్ల అక్రమార్జన వెలుగులోకి వచ్చింది. తాజాగా మంగళవారం చిక్కిన ల్యాండ్ అండ్ సర్వే డిపార్ట్‌మెంట్ డీడీ సుంకరి నరహరిరావు అక్రమార్జన రూ.13.05 కోట్లుగా తేల్చారు. ఈ ముగ్గురి ఆస్తుల విలువ బహిరంగ మార్కెట్లో కనీసం రూ.500 కోట్లు ఉంటుంది. దూకుడు పెంచిన ఏసీబీ : ఇలాంటి ఘటనలు అధికమవుతుండటంతో ప్రభుత్వం ఏసీబీకి పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. దీంతో ఏసీబీ దూకుడు పెంచింది. ఈ క్రమంలో అక్రమార్కుల చిట్టా ఒక్కొక్కటిగా బయటకు వస్తోంది. 2020లో ఈ కేసులు కేవలం 94 నమోదయ్యాయి. గత ఏడాది ఈ సంఖ్య 199కి చేరింది.

## హైదరాబాద్‌లో చెవులు గిల్లుమంటున్నాయి - వేళాపాళా లేకుండా



**హైదరాబాద్ :** మహా నగరంలో ఒకవైపు వాయు కాలుష్యం పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తుండగా, వాహనాల ఇంజిన్లు, హారన్లతో శబ్ద కాలుష్యం కూడా తారాస్థాయికి చేరుతోంది. ప్రధానంగా వన్యప్రాణులను సంరక్షిస్తూ వాటికి నిలయమైన జూపార్క్, ఉన్నత విద్యను అందించే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) లాంటి సున్నితమైన ప్రదేశాల్లో పరిమితికి మించిన శబ్ద కాలుష్యంతో చెవుల్లో మోత మోగుతోంది. ఇక్కడ రాత్రి, పగటి వేళల్లో నిర్ణీత ప్రమాణాలను దాటి కాలుష్యం నమోదవుతోంది. జూపార్క్, హెచ్‌సీయూలతో పాటు చాలా ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంటోంది. ఈ సంవత్సరం జనవరి నుంచి మే వరకు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) రియల్‌టైమ్ నాయిస్ మానిటరింగ్ స్టేషన్లకు సంబంధించిన గణాంకాల ద్వారా ధ్వని కాలుష్య ప్రభావిత ప్రాంతాల గురించి తెలుసుకోవచ్చు. ఈ సమస్య హైదరాబాద్, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో తీవ్రమవుతోందని రాష్ట్ర పొల్యూషన్ బోర్డు గణాంకాల ద్వారా స్పష్టమవుతోంది. ఈ ప్రాంతాల్లో పరిమితికి మించి : వాయు కాలుష్యంతో పాటు అధికమవుతున్న ధ్వని కాలుష్యం హైదరాబాద్ నగరం సహా పరిసర జిల్లాల్లోని ప్రజారోగ్యానికి, పర్యావరణానికి సవాల్‌గా మారుతోంది. చుట్టుపక్కల నాలుగు జిల్లాల పరిధిలో ఉన్న తొమ్మిది మానిటరింగ్ సెంటర్లలో నమోదైన గణాంకాలను గమనించగా ఇండస్ట్రియల్ ఏరియాలైన గడ్డపోతారం, జీడిమెట్ల, సనత్‌నగర్‌లలో మాత్రమే శబ్ద కాలుష్యం పరిమితి కంటే కాస్త తక్కువగా ఉంటోంది. ఇక తార్నాక, జూబ్లీహిల్స్, హెచ్‌సీయూ, జేఎన్‌టీయూ, జూపార్క్ తదితర ప్రదేశాల్లో నిర్ణీత ప్రమాణాల పరిమితులను దాటి సగటున 15 నుంచి 25 డెసిబెల్స్ దాకా అధిక శబ్దాలు నమోదవుతున్నాయి.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి



**రాజాపేట, జూన్ 17 :** రాజాపేట మండలంలోని నమిలే గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని హౌసింగ్ పీడీ లక్క అలివేలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను సందర్శించి పనుల నాణ్యత, నిర్మాణ వేగం, లబ్ధిదారులకు అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన హౌసింగ్ పీడీ, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి అర్హులైన నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే లక్ష్యమని తెలిపారు. ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులు త్వరగా గృహ ప్రవేశం చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

## హైడ్రా చట్టానికి అతీతం కాదు.. ప్రైవేటు ఆస్తిలోకి వెళ్లినందుకు కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు సీరియస్




ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంటలు కబ్జాకు గురి కాకుండా.. ఇప్పటికే ఆక్రమించిన వాటిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా కు కొన్నిసార్లు ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. కొన్ని భూములు ప్రభుత్వానికి సంబంధించినవే అని నిరూపించడంలో అధికారులు విఫలం కావడం వల్ల.. అలాంటి భూముల్లోకి హైడ్రా వెళ్లినపుడు.. కొన్నిసార్లు హైకోర్టు మొట్టికాయలు వేస్తోంది. తాజాగా మరో ఘటనలో హైడ్రా తీరుపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. భూములకు రక్షణ కల్పిస్తూ తాము ఆదేశాలు జారీ చేసినప్పటికీ.. ప్రైవేటు ఆస్తిలో ప్రవేశించినందుకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తీరుపై కోర్టు ఆగ్రహించింది. రంగారెడ్డి జిల్లా మల్కాజిగిరి మండలం లోతుకుంట ప్రాంతంలోని సర్వే నంబర్ 1, 2 లో ఉన్న భూమికి సంబంధించిన యజమాన్య స్వాధీన హక్కులను రక్షిస్తూ తాము ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినా.. ప్రైవేట్ ఆస్తిలోకి వెళ్లినందుకు హైడ్రా కమిషనర్ తీరుపై హైకోర్టు మండిపడింది. హైకోర్టు ఉత్తర్వులను హైడ్రా బహిరంగంగా ఉల్లంఘించిందని.. హైడ్రా ప్రత్యేక విభాగంగా భావిస్తున్నట్లు కనిపిస్తోందని తీవ్రంగా వ్యాఖ్యానించింది. కానీ హైడ్రా కూడా చట్టానికి అతీతులు కాదని.. పరిపాలనా వ్యవస్థలో ఒక భాగమేనని కోర్టు స్పష్టం చేసింది. చట్టపరిధిని దాటి వ్యవహరించే అధికారం హైడ్రా అధికారులకు లేదని ధర్మాసనం తేల్చి చెప్పింది. ఇక నుంచి ఆ భూమిలోకి ప్రవేశించబోమని హైడ్రా తరఫు లాయర్ కోర్టుకు హామీ ఇవ్వడంతో.. దాన్ని ఉల్లంఘించొద్దంటూ.. కోర్టు హైడ్రా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో ఆ భూమి ని హైడ్రాపై దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై విచారణను హైకోర్టు ముగించింది.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com